Regd. No. H. 18.

ఏడిప్రతి 30 పైసలు

శుక్రవారం 24-12-71

అన్ని సైజుల పాలిథిలిన్ సంచులు, ట్యూబులు, షీట్లు, డైమన్ స్నాట్ క్వాలిటీ ప్లాస్టిక్ కేను, సరసమైన ధరలకు దొరుకును.

తయారుచేయువారు:

V. S. ప్లాస్టిక్స్,

ఫోన్స్ : 335, 738, 1015.

నంతపేట - నెల్లూరు.

శోణరేఖ

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు


సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 51

24-12-71 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్‌లో

THE BATTLE OF BRITAIN

బ్రిటిష్ యుద్ధం

బ్రిటన్ - జర్మనీలమధ్య జరిగిన రెండవ ప్రపంచ యుద్ధం.
(కలర్)



స్వర్గీయ రేబాల పట్టాభిరామరెడ్డి స్మృత్యంకమైన నెల్లూరుజిల్లా కేంద్ర గ్రంథాలయ భవనం. (ప్రారంభోత్సవం విశేషాలు 7 పేజీలో)

ముఖ్యమంత్రికి గ్రూపులేదు; గ్రూపునాయకత్వమూలేదు!

అడ్‌హాక్ కమిటీ వ్యవహారం యీ విధంగా అనిశ్చితంగా వున్నప్పటికీ, అటు బ్రహ్మానందరెడ్డి వర్గం, ఇటు సంజీవయ్య వర్గం ఎన్నికల్లో పాల్గొనేటందుకు తమ తమ వర్గాలవారికి టికెట్లు సంపాదించుకొనడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ రెండు వర్గాలవారికికూడా ముఖ్యమంత్రి నరసింహారావుగారి ధోరణి అర్థం కాకుండాను, అసంతృప్తిజనకంగాను వుంది.

సంజీవయ్య వర్గం వారికి మంత్రి పదవులు బాగానే లభించాయి. ఇందువల్ల బ్రహ్మానందరెడ్డిగారి హయాంలో దాదపు అడుగంటిపోయిన ఈ వర్గం కొత్త బలాన్ని పుంజుకుంటున్నది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని రాష్ట్రంలో రాజకీయ పెత్తనం వహించడానికి వీరు సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వీరికి వేరే అభ్యర్థి ముఖ్యమంత్రి పదవికిలేరు. పైగా నరసింహారావుగారి ఎంపిక వ్యవధానమంత్రి ప్రమేయంతో జరిగింది కాబట్టి ఫిబ్రవరి ఎన్నికల అనంతరంకూడా అయన్నే పార్టీ నాయకుడుగా ఎన్నుకోవాలని వారి వత్తిడి.

మా హైదరాబాదు విశేషాలు

కాని తమ వర్గం బలపడడానికి, జిల్లా సంఘాల్లో, జిల్లాపరిషత్తుల్లో దాలాకాలంగా ప్రబలంగావున్న బ్రహ్మానందరెడ్డి వర్గం వారిని తొలగించడానికి, కనీసం బలహీన పరచడానికికూడా ముఖ్యమంత్రి అడుగులు తమకు దొరకడంలేదన్న అసంతృప్తి వారిలో బాగా కనిపిస్తున్నది.

తనలో ముఖ్యులైనవారిని మంత్రివర్గంలోకి తీసుకొనకపోవడం, కాంగ్రెసు వ్యవస్థలో తమస్థానాలకు భంగం కలగకుండా చూడడంలోను తమకు ముఖ్యమంత్రి ఏమాత్రం సహాయం చేయడంలేదని బ్రహ్మానందరెడ్డి వర్గంలో కూడా దాలా తీవ్రమైన అసంతృప్తివుంది. నిజానికి బ్రహ్మానందరెడ్డిగారు తమ నమ్మకస్థులనెవరినీ మంత్రివర్గంలో చేర్చుకొనమని నరసింహారావుగారికి చెప్పలేదు.

పరిస్థితులు ఇలావుండే, అటు బ్రహ్మానందరెడ్డి వర్గానికి ఇటు సంజీవయ్య వర్గానికీ చెందని కాంగ్రెసు వాదులు పరిస్థితి మరీ ఘోరంగావుంది. వీరు బలపడడం ఎవరికీ ఇష్టమున్నట్టు కనిపించడంలేదు. ఉదాహరణకు గుంటూరు మునిసిపల్ ఛైర్మెన్ చేబ్రోలు హనుమయ్యగారిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి సంకల్పించినప్పుడు, బ్రహ్మానందరెడ్డిగారు దాలా గట్టిగా వ్యతిరేకించారని తెలుస్తున్నది. గుంటూరు జిల్లాలో తమ వర్గానికి చెందనివారెవరూ రాజకీయ ప్రాబల్యం పొందడం బ్రహ్మానందరెడ్డిగారికిష్టంలేదు. అందుకే అయన నన్నపనేని వెంకటరావుగారిని ప్రదేశ్ ఎడ్‌హాక్ కమిటీకి అధ్యక్షుడుగా చేయడాన్ని దాలాబలంగా వ్యతిరేకించారు. పోసి ముఖ్యమంత్రియైనా వీరిని దగ్గరకు తీస్తారా అంటే అందుకకూడా అస్కారం కనిపించడంలేదు.

నరసింహారావుగారి రాజకీయ ప్రవర్తనను గమనిస్తే కనిపించేది వీమిటంటే అయనకు స్వంతగ్రూపు ముఠా కట్టడం ఏమాత్రం ఇష్టంలేకపోవడం, అలాగే మరో

—కొరవ 12 వ పేజీలో

రా తమ్ముడూ, రా

'రసిక'

వెయ్యిసంకల్పాలు నాతో
యుద్ధం చేస్తానన్నావు!
పట్టుమని వెయ్యిగంటలైనా
పరువు నిలుపుకున్నావుకావు!

కాలికింద నన్ను తొక్కిపట్టి
'క్రష్' చేస్తానన్నావు!
అపని యానాడు నేనెక్కడ చేస్తానో అని
శరణంటూనాచ్చి కాళ్లుపట్టుకున్నావు!

నాగొని కడవటి నెత్తురొలికి
నేలదించేవరకు పోరు
కొనసాగిస్తానన్నావు!
అని ఒకవారమైనా గిర్రునతిరక్కముందే
ఆత్మసమర్పణపత్రం
సమర్పించుకున్నావు!

పద్మానదిలోని తెల్లదామరలన్నిటిని
అరుణపద్మాలుగా మార్చివేసిన నువ్వు
వల్లంతల్లి గంగాభవానీస్వైరం
రక్తసిక్తంగావిస్తానని బంకెపోతావ!

కాశీంశ్వేశ్వరుని కటాక్షంవల్ల
గంగవ్వగండం తప్పిపోయింది!
గంగోదకమింకా తెల్లగానేవుంది!
నీ ముఖమే రంగుమారింది!

ఒకానొకనాడు "పెద్దమనుషుల"ముందు
అన్నమ నన్ను, 'అనరాని మాట'అన్నావు!
ఆ అన్నే 'కాలభైరవుడై'ఎదురునిలిచేసరికి
అయువులు దాలించుకొని
పోరముడుచుకున్నావు!

ఒక్కమాట చెబుకున్నాను, విను-
అన్నపై,
అందునా, ధర్మరాజవంటి అన్నపై,
కత్తిగట్టిన యీ తమ్ముడూ
బ్రతికి బట్టకట్టలేడు.
ఇకనైనా బుద్ధితెచ్చుకొని
ఈ "కత్తివైరాన్ని" కాల్చివేయి.

ఈ వసుఖండం మనకతల్లి:
నువ్వు తమ్ముడివి, నేను అన్నను;
మూడవవిడ్డకై
మువ్వటపడింది మనతల్లి!

పిల్లేరంటూ సురిటిగదిలో
బిందులాలొక్కావు నువ్వు!
ఫలితం,
సుఖంగా బరిగిపోవలసిన కాన్పు
ప్రాణాంతకంగా పరిణమించింది!

ఈశ్వరకృపవల్ల, అల్లాకటాక్షంవల్ల
తల్లిబిడ్డా క్షేమంగావున్నారు!
రా తమ్ముడూ, రా
తల్లిని పలకరిద్దాంపద!
మన చిట్టితమ్ముణ్ణి
ముద్దాడిపద్దాం పద!

Ask For

GWALIOR **HEADLINERS** SUITING

Terenesho

Nellore.

OPPOSITE: **BOMBAY DYEING.**

రైతుసోదరులకు విజ్ఞప్తి

మావద్ద మద్రాస్ ఫర్టిలైజర్సువారి ఎఱ. పి. కె. కాంప్లెక్సు 17-17-17; 14-28-14; యూరియా (46%). షా వాలేస్‌వారి సూపర్ ఫాస్ఫేటు; అమ్మోనియం సల్ఫేటు, అ. స. నైట్రేట్, క్యా. అ. నైట్రేట్, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ మొదలగు రసాయినిక ఎరువులు, హైబ్రిడ్ వరి, జొన్న, సజ్జ మొక్కజొన్న విత్తనములు, మేలైన కూరగాయ విత్తనములు, అన్ని రకముల పైర్ల తెగుళ్ల మందులు సరసమైనధరలకు విక్రయించబడును.

వినాయక ఫర్టిలైజర్స్,

(ఆత్మకూరు బస్టాండు ప్రక్కన)

15/714 జెమ్సుగార్డెన్స్,

నెల్లూరు-2 (ఎ. పి.)

ప్రొ॥ గండవరపు శ్రీనివాసులురెడ్డి,
వల్లభనేని పార్థసారధి.

In the Court of the Addl. District Munsiff of CHITTOOR.

S. C. No. 113 of 1971

S. R. Gariga Chetty sons by managing partner Sri Manohar Gupta —Plaintiff.

B. Munirathanm —Defendant.

Please take notice that the above suit filed by the plaintiff against the defendent is posted for your appearance (Defendant) on 18-1-1972. If you do not appear on the above date, at 11 a. m. in the above court, the suit will be decided in your absence and it will be decreed with costs.

—K. C. VARADACHARI,
Advocate for plaintiff.

ఎల్లాయపాళెం గ్రామపంచాయతి
టెండరు నోటీసు

ఇందుమూలమున యావన్మందికి తెలియ జేయడమేమనగా ఈ క్రింద కనుపరచిన పనులకు సీలు వేయబడిన టెండర్లు 4-1-72 తేది సాయంకాలం 4 గంటలవరకు ఈక్రింది సంతకముదారుచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని స్వీకరింపబడును. అదే రోజు హాజరయిన టెండరుదార్ల సమక్షమున 4-30 గంటలకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పని దినములలో 10-30 గంటల నుండి 4 గంటలలోగా తెలిసికొనవచ్చును.

1. దేవాంగులపాలెంలో వముబాల సుబ్రహ్మణ్యం యింటినుండి వై. గురవయ్య యింటివరకు మరియు దాకలపాలెంవద్ద గల బావినుండి గంగమ్మదేవాలయంవరకు మురికికాలువ నిర్మాణము: ఎస్టిమేటు: రూ. 2880 లు, ధరావతు రూ. 165 లు.

2. హనులో రోడ్డువేయుట: ఎస్టిమేటు: రూ. 600, ధరావతు: రూ. 30 లు.

3. గ్రామములో అచ్చటచ్చట బోర్ వెల్ నిర్మాణము (ఒక్కొక్కదానికి): ధరావతు: రూ 20 లు.

పి. రామయ్య,
కార్యనిర్వాహక అధికారి,
ఎల్లాయపాళెం పంచాయతి.

కందుకూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 87 of 71 Sc. 239 of 70

నిలిశెట్టి తిరిపాలు —వాది (డి. హో)
గంగవరపు వెంకయ్య వగైరాలు —ప్రతివాదులు(జె.డి.లు)

పై నెంబరు డిక్రీబాకీ, ఖర్చులు వగైరా రాబట్టుకొనుటకుగాను ప్రతివాదుల తాలూకు యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పైకోర్టువారియెదుట 17-1-72 తేది బహిరంగముగా యేలంవేయబడును. కావ కొనదలచినవారువచ్చి యేలములో పాల్గొని పాటపెట్టవచ్చును.

షెడ్యూలు: కందుకూరు తా. వచ్చవ గ్రామములోని నెం. 255 వ ట్టా దాఖలా సర్వే నెం. 95/1(డి) రు యి 2-50 ట్లకు హద్దులు [తూ] కాకుమాని చెన్నయ్య భూమి కొంతవరకు; తాతా కొండయ్య భూమి కొంతవరకు [ద] యాదర వెంకటేశ్వర్లు భూమి [వ] అల్లం నాయుడు భూమి కొంతవరకు; ప్రతివాదులు అయిన గంగవరపు వెంకయ్య, లక్ష్మయ్యగారల భూమి కొంతవరకు [ఉ] మూలె చిన్నప్ప రెడ్డి భూమి యీ నాలుగు హద్దులలోని య 2-50 ట్లు లేక 1.01 హెక్టార మెట్ట భూమి. వార్షికయం రూ. 200 లు అమినా క్రయం రూ 750 లు.

—వి. తిరుపతినాయుడు,
డి. హో. అడ్వకేటు.

✱ జమీన్ రైతు ✱

శ్రీ విరోధికృతు పుష్య శుద్ధ సప్తమి శుక్రవారం 24-12-1971

భుట్టో వచ్చాడు!

యాహ్యాఖాన్ పదచ్యుతుడయ్యాడు; ఆయన స్థానంలో పాకిస్థాన్ ప్రెసిడెంటుగా, మిలిటరీ నియంతగా భుట్టో వచ్చాడు. పాకిస్థాన్‌లో ఎవరు అధికారానికి వచ్చినా మనకు సంతోషమూ లేదు, విచారమూలేదు. ప్రతిఒక్కరూ ఇండియా విరోధిగా అధికారానికి వచ్చేవాడే. ఇండియామీద ద్వేషంతో గద్దెనెక్కినట్లే; ఆ అసూయద్వేషాలతోనే దహించుకొని పోతుంటారు. ఈ ఇరవై ఐదేళ్లలో పాకిస్థాన్ పాలకుల రాతేఇది!

నాలుగు వారాలక్రితం, పాకిస్థాన్ మనమీద దండెత్తకముందే, మా సంపాదకీయంలో ఇలా వెలిబుచ్చాము:

> ఇండియాతో యుద్ధం రుచిని అయూబ్ ఖాన్ చవిచూచాడు. యాహ్యాఖాన్‌కు ఏమితెలుసు? అందువల్లే ఆయన మిడిసిపడుతున్నాడు. ఇండియాతో చెలగాటం ఎంత ప్రమాదకరమో అయూబ్ నడిగి తెలుసుకొని అపిమ్మట యాహ్యాఖాన్ కుప్పిగంతులు ప్రారంభించివుంటే ఎందుకైనా బాగుండేది. అయూబ్ వలెనే తానూ పదభ్రష్టుడు కాదలచుకున్నాడేమో, యాహ్యాఖాన్ బాంగ్లా ప్రజలపై కత్తికట్టాడు; ఇండియాపై కాలుదువ్వుతున్నాడు. అయూబ్ గతి యాహ్యాకూ పట్టక తప్పదు....

ఇదే హెచ్చరికను ఇప్పుడు భుట్టో గారికి చేయవలసివస్తున్నది. 1965 లో, 1971 లో ఇప్పుడు ఇండియాతో యుద్ధం, పాకిస్థాన్‌కు ఆత్మవినాశకరమైనదని భుట్టోకు ప్రత్యక్షంగా తెలుసు. అయినా యుద్ధానికి ముందేకాదు, పదచ్యుతుడైన యాహ్యా స్థానాన్ని అలంకరించిన పిమ్మట కూడా భుట్టో ప్రలాపాలు, భ్రమలు చూస్తుంటే అనుభవమూ, చరిత్ర పాక్ నాయకుల విషయంలో దండగేననిపిస్తుంది. భుట్టో ఇండియాపై పగ సాధిస్తానంటున్నాడు; బాంగ్లాదేశ్ ఇంకా పాకిస్థాన్‌లోని భాగమేనన్నట్లు కలలు కంటున్నాడు; కాశ్మీర్ సమస్య పరిష్కారం కానిదే ఇండియాతో సంప్రతించ నంటున్నాడు; ఇంకా ఏమేమో పిచ్చి పిచ్చిగా వాగుతున్నాడు, వ్యవహరిస్తున్నాడు.

భుట్టో ప్రలాపాలు, ప్రతాపాలు ఎవ్వరికీ ఆశ్చర్యం కల్గించడంలేదు. ఇండియాతో వెయ్యేళ్ళు యుద్ధం చేస్తామన్న ప్రబుద్ధుడు భుట్టో అన్న సంగతి అందరికీ తెలుసు. బాంగ్లా సమస్య సామరస్యంగా పరిష్కారం కాకుండా, పాకిస్థాన్‌లో ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పడకుండా, లక్షలాది తూర్పు బెంగాల్ ప్రజలను నిష్కారణంగా నిర్దయగా కాల్చిచంపి, కడకు యాహ్యాచేత ఇండియామీద యుద్ధం ప్రకటింపజేసిన ఘనుడు భుట్టో అనే విషయమూ తెలియనివారు లేరు. 1965 లో తాష్కెంట్ ఒప్పందానికి అంగీకరించి, యుద్ధం విరమించిన అయూబ్ ఖాన్‌ను దుయ్యబట్టి, అతనిమీద ప్రజలను రెచ్చగొట్టి, అతని పదచ్యుతికి కారకుడు భుట్టో అనే సత్యమూ ఎల్లరూ ఎరిగినదే. మతమౌఢ్యము, భారతద్వేషమూ తప్ప ఇంకే వున్నతాశయము, లక్ష్యమూలేని వ్యక్తి భుట్టో అనేది కొత్త విషయంకాదు. పాకిస్థాన్ విచ్ఛిత్తికి కారకుడు భుట్టో అని ప్రపంచం కోడై కూస్తున్న విషయమూ వినకుండా వున్నవారులేరు. అందువల్ల భుట్టో మాటలు, వైఖరి భారతీయులకు ఆశ్చర్యం కల్గించడంలేదు, ఆతాంకం అంతకుముందే కల్గించడంలేదు.

భుట్టో బెదిరింపులను లక్ష్యపెట్టాల్సిన అవసరంలేదుకాని; మనం ఎల్లవేళలా అప్రమత్తంగా వుండవలసిన అవసరంమాత్రం వుంది. పరపతి కూడా పోగొట్టుకొని, లోకం దృష్టిలో నవ్వులపాలైన అమెరికా చైనాలు ఇంతలో భుట్టోను వెన్నుతట్టి ఇండియామీద దండయాత్రకు సహాయపడతాయని అనుకోము. కాళ్ళు కీళ్ళు ఎక్కడివక్కడ విరిగి, రెండు ముక్కలైపోయిన పాకిస్థాన్ మరొక యుద్ధానికి సాహసిస్తుందనికూడా అనుకోము. అట్లని అజాగ్రత్తగామాత్రం వుండలేము, వుండకూడదు. దానికి దేశం అన్నివిధాల బలంగా వుండడం అవసరం. సైనికంగానేకాదు, అన్ని విషయాల్లో స్వయం ఆధారంగా, స్వయం పోషకంగా వుండాలి. విదేశాల సహాయం లేకపోయినా మన అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడకుండా జరిగిపోయేట్లు, వ్యవసాయ పారిశ్రామిక వుత్పత్తులు ఇతోధికంగా పెంపొందేట్లు, రక్షణ సన్నాహం యథావిధిగా కొనసాగేట్లు పాటుపడవలసివుంది; ఒక బలమైన దేశంగా నిలబడవలసివుంది. నీతులు న్యాయాలు, సిద్ధాంతాలు ఆదర్శాలు ఈ రోజుల్లో నేటి ప్రపంచంలో విలువలేనివి. దెబ్బకు దెబ్బ తీయగలిగిన శక్తి ఒక్కటే గుర్తింపబడుతున్న దినాలివి. ఈ సత్యాన్ని మనం గుర్తించాలి; దానికి తగినట్లు ఆయత్తం కావాలి. అది సులభసాధ్యం కాదు; ప్రభుత్వం చేయగలిగిందీకాదు; ప్రజలందరూ పరిపూర్ణంగా సహకరించవలసింది, దీక్షతో కృషి చేయవలసింది. విజయానికి సంబరపడి లాభంలేదు; ఆ విజయానికి ఎంత కృషి, శ్రమ, త్యాగము అవసరమో అనేది ఆలోచించవలసివుంది. మొన్నటి పాకిస్థాన్ యుద్ధం ప్రతి భారతీయునిలో తన గురుతర బాధ్యతను గుర్తింపచేయగలదనే మా విశ్వాసం.

భుట్టోకాని, పాక్ ప్రజలుకాని భారత ద్వేషాన్ని ఎంత శీఘ్రంగా వదలివేస్తే తమకు తమ దేశానికి అంత మంచిదని గ్రహించడం మంచిది. బాంగ్లాదేశ్ స్వతంత్ర దేశమనే సత్యాన్నికూడా వారు గుర్తించడం మంచిది. భారత-పాకిస్థాన్-బాంగ్లాదేశాల పరస్పర స్నేహ సహకారాలు ఈ ఉపఖండం సుఖశాంతులకు అవసరమనే విషయాన్ని గ్రహించడం మంచిది. ఈ మంచి బుద్ధి పాక్ పాలకులకు, ప్రజలకు కలగాలని ఆకాంక్షిస్తున్నాము. బాంగ్లాబంధు ముజిబుర్ రహమాన్‌ను విడుదల చేయుట ద్వారాను, భారత బాంగ్లా దేశాలతో నిర్యుద్ధ సంధి చేసుకోవడం ద్వారాను పాకిస్థాన్ వివేకాన్ని ప్రదర్శించగలదని, స్వీయ వున్నతికి సోపానం నిర్మించుకో గలదని ఆశిస్తాము.

జనవాణి

పాక్ రాబందు

గతవారం 'జమీన్ రైతు' లో మొదటి పేజీలో బాంగ్లా అవతరణ గూర్చిన రాజకీయ వ్యాసం చాలా 'గొప్పగా, గంభీరంగా, గౌరవంగా, తృప్తిగా' వుంది. యుద్ధ విరమణ తర్వాత భుట్టో వుపన్యాసాలు చదువుతుంటే మళ్ళీ యీ భారత వుపఖండంలో యుద్ధం వచ్చే ప్రమాదం వుందా అనిపిస్తుంది. యాహ్యాను మించిన యుద్ధోన్మాది భుట్టో పాక్ అధినేత కావడంతో, ఇండియా పాకిస్థాన్ సంబంధాలు మరింత బలహీన పడ్తవేమోననే ఆందోళన సర్వత్రా కలుగుతూంది. నూరు పశువులనుతిన్న రాబందు గాలివానకు కొట్టుకపోతే, దాని తలదన్నే రాబందువచ్చి గద్దెమీద కూచుంది.

నెల్లూరు —కె. పద్మయ్య

▲

అంతటి భాగ్యం కలిగించండి!

గత నాలుగైదు సంవత్సరాలుగా శ్రీ వండితారాధ్యుల సాంబమూర్తి నెల్లూరులో త్యాగరాజ స్మరణోత్సవాలు ఘనంగా జరిపిస్తున్నారు. ఎక్కడెక్కడినుండో సంగీత విద్వాంసులను పిలిపించి, నెల్లూరీయులకు కర్ణపేయమైన కర్ణాటక సంగీతం వినిపింపజేస్తున్నారు. అలాగే మూలపేట వేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్తలు గత రెండేళ్ళుగా అఖిలభారత ఖ్యాతిగల విద్వాంసుల సంగీత కచేరీలు యేర్పాటు చేస్తున్నారు. ఎందరో మహానుభావుల సంగీతామృతాన్ని ఆస్వాదించే భాగ్యం నెల్లూరుకు కలిగింది.

కాని యింతవరకు యం. యస్. సుబ్బులక్ష్మి, పట్టమ్మాళ్, యం. యల్. వసంతకుమారి, వసంతకోకిలం, పి. లీల, శరగోపన్, శిర్కాళి గోవిందరాజన్ మొదలగు విద్వాంసులను ఆహ్వానించడం జరగలేదు. ఈసారైనా వారి గానమాధుర్యాన్ని చవిచూచే అదృష్టం సంగీతాభిమానులకు కలిగించవలసిందిగా సాంబమూర్తిగారిని, వేణుగోపాలస్వామి దేవాలయ ధర్మకర్తలను కోరుతున్నాను.

నెల్లూరు —విస్సా రామచంద్రరావు

▲

యస్. యస్. యల్. సి పాసైనవారేం కావాలి?

యస్. యస్ యల్. సి. రద్దుచేశారు; యస్. యస్. సి. ప్రవేశపెట్టారు. యస్. యస్. సి. పాసైనవారు లక్షణంగా జూనియర్ ఇంటర్‌లో చేరుతున్నారు. ఇప్పుడు యస్. యస్. యల్. సి. పాసైనవారిగతే అగోచరంగా వుంది. పి. యు. సి. లేకపోయె; జూనియర్ ఇంటర్లో చేర్చుకొనక పోయిరి! జూనియర్ ఇంటర్‌లో చేర్చుకోవద్దా, కూడదా అనే వివరణ ప్రభుత్వం నుండి రాలేదట. విద్యార్థులు యెన్నిమార్లు ప్రభుత్వానికి విన్నవించుకొన్నా విన్నవారులేరు. ఆ వివరణ యేమిటో, దాని కింతాలస్యమెందుకో అర్థంకాదు. ఎస్. ఎస్. ఎల్. సి. పాసైనవారికి యింటర్ రెండవ సంవత్సరంలో చేర్చుకోవడం సముచితం. విద్యాశాఖ వెంటనే ఆ వివరణ పంపి, యస్. యస్. యల్. సి. పాసైనవారి

—కొరవ 12 పేజీలో

మాట కచేరి

★★ గోపి ★★

వెంకటగిరికాలేజి గొడవలు — ఉద్యోగ పరిత్యాగంచేసిన ఐదుగురు లెక్చరర్లు!

అప్పరాల్ — ఒక చిన్న అటెండరు వుద్యోగం దొరకడం గగనకుసుమం లభించడంగావున్న యీ రోజుల్లో; రిటైర్ అయిన తర్వాతకూడా యెక్స్‌టెన్షన్‌కోసం దేబిరిస్తూ, అడ్డమైనవాళ్లకూ దణ్ణాలు దస్కాలు పెడ్తున్న యీ గడ్డు దినాల్లో; నెలకు 450 కరకు రూపాయల్ని కళ్ళు జూపే బంగారంలాంటి లెక్చరర్ వుద్యోగాన్ని వుత్త పుణ్యానికి వదలుకున్న ఉద్యోగ పరిత్యాగ మహానుభావులను గూర్చి మీరు ఇప్పుడైనా, యెక్కడైనా విన్నారా? వినివుండరు; నేను చెబుతా వినండి—

వెంకటగిరి విశ్వోదయ కాలేజి నుండి యిటీవల ఐదుగురు లెక్చరర్లు రాజీనామా చేసి వెళ్ళిపోయారట. నిజంగా ఆ త్యాగ పురుషులను పిలుచుకొచ్చి, ఘనంగా సన్మానించాలని నాకు బలే యిదిగావుంది! విద్యాధికులై వుండి, ఈ దౌర్భాగ్య దేశంలో వుద్యోగం ప్రాప్తించే అదృష్టానికి నోచుకోలేని మరొక ఐదుగురు నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించిన ఆ లెక్చరర్ త్యాగులను వేనోళ్ళ కీర్తించాల్సిందే!

అయితే, ఆ లెక్చరర్లు యెందుకు రాజీనామా చేశారయ్యా అంటే — కాలేజిమీద అలిగి అట! ఎందుకా అలుక, ఏమా కథ?

కాలేజి కమిటీ—యింకా ఖచ్చితంగా చెప్పుకోవాలంటే కమిటీ అధ్యక్షుడు జె. వి. నరసింహారావుకు, ప్రిన్సిపాలు వై. వి. చలపతిరావుకు చెడినసంగతి పాఠకులకు తెలిసిందే. వై. వి.ని (ప్రిన్సిపాలు) సాగనంపాలని జె. వి (కమిటీఅధ్యక్షుడు); జె. వి.ని ఓడించాలని వై. వి.— కోర్టులకు; డి. పి. ఐ ఆఫీసుకు ప్రదక్షిణాలు చేయడం; వారి వ్యక్తిగతద్వేషాల్లో వెంకటగిరీయుల కలల ఫలమైన కాలేజి ప్రతిష్ఠను కోల్పోవడం— యీ వైనమంతా మీరు యెరిగినదే. ఆ కథ అటుంచండి.

కోర్టుల తిప్పటలో అలసిపోయిన చలపతిరావు అస్త్రసన్యాసంచేసి, దావాలు గీవాలు వుపసంహరించుకుని తన దోవ తాను చూచుకున్నాడట. అంతట, ఆ లెక్చరరుపుంగవుల్లానికి కనువిప్పు కల్గిందట. 'అహా! సాక్షాత్తూ చలపతిరావంతటి వాడే విల్లు, అంబులు పారేసి వెళ్ళిపోవల్సి వచ్చిందికదా; ఈవెంకటగిరి కాలేజి కరాళ దంష్ట్రలో నలిగిపోవల్సి వచ్చిందికదా! ఇక మనమనగా యెంత? మనకు సేఫ్టీ యేమి వుంటుంది కాలేజిలో? సేఫ్టీ లేనప్పుడు ఈ ఉద్యోగం చేసేమి, చేయకేమి' అని తల పోసికొని, రాజీనామాలు గిరేశారట!

ఇక్కడొక తిరకాసుంది. అట్లా రాజీనామాలు యిచ్చి వెళ్ళిపోయిన సదరు ఐదుగురూ, నేరుగావెళ్ళి కావలి జవహరు భారతిలో వాలారు; ఐదురుగా ఐదురు కున్నారు! శత్రురాజ్యంనుండి పారిపోయి వచ్చిన కాందిశీకులకు శరణ్యమిచ్చినట్లు, జవహరు భారతివారికి వుద్యోగాలిచ్చి, సమాదరించిందట.

ఇదీకథ. మరి యిదేమి మహత్తరమైన

—కొరవ 7 వ పేజీలో

యుద్ధ స్థాయిలో దేశాభివృద్ధికి పూనుకుంటేనే ముక్తి

యుద్ధాన్ని జయించినట్లు- శాంతినికూడా జయించాలి!

ఈ వ్యక్తులందరికి యాహ్యాఖాన్ వైఖరి పూర్తిగా తెలిసిపోతుంది. అందుకా ఎందుకో? ఇది వ్రాస్తూవుండగానే తెలిసింది. యుద్ధ విరమణకు అంగీకరించాడు.

అనగా బాంగ్లాదేశ్ విముక్తికి సంపూర్ణంగా సాయపడి (!) పశ్చిమ పాకిస్తీమును రక్షించుకున్నాడు. 'అటాక్ కాశ్మీర్' సంగతి ప్రశ్నార్థకం. ఈ వ్యక్తులందరూ ఒప్పలనే పాఠకులు నిజం తెలుసుకుంటారు.

బాంగ్లాదేశ్ విమోచనం, చైనా తాను పాక్-భారత యుద్ధంలో పాల్గొనేదిలేదనే వ్యగటన – రెండూ యాహ్యా వెన్నెముక విరిచినవి.

చైనా, అమెరికాలు కల్పించుకునివుంటే రష్యా ఆ సవాలుకు జవాబు చెప్పడానికి



సిద్ధంగానే వుండెను. అందువలన అరెండు శక్తుల తోక ముడిచినవి. సప్తమ నౌకాదళ సంచారం, ఉద్దాభ్ వైపున చైనాసేనల కదలిక– ఈ అపాయాలు రెండూ తాత్కాలిక పెదిరింపులుగా ప్రత్యక్షమై అంతలోనే అంతర్ధానమైనవి.

• • •

ఇప్పటికీ మూలాధారం మన సైనిక-నౌకా-వైమానిక శక్తులలో పెరుగుదల. మన శాంతి ప్రియత్వం మనలను కాపాడలేదు. మన శక్తిలో పెంపురాగానే మనకు రక్షణ కలిగింది.

పాకిస్తాన్ పాలకవర్గానికి మరొకభాష అర్థంకాదు. అందువల్లనే వాటికి మనకూ జగడం పెరిగింది. రెండు దశాబ్దాలకు పైగా యమయాతన అనుభవించాం. ఇప్పుడో? మనభాష అర్థమైనది. కావలసిన ఫలితం రానేవచ్చింది.

ఈ శక్తితోపాటు ఆర్థిక-పారిశ్రామిక-వ్యావసాయిక రంగాలలో ఇంకా ఎక్కువ ప్రగతిని మనం సాధించకపోతే మనభాష చైనాకు పూర్తిగా అర్థంకాదు.

• • •

అంతేగాదు, యుద్ధాన్ని జయించినట్లుగానే శాంతిని మనం జయించవలెను.

యుద్ధ సమయంలో ఎంతో ఒక్కటై నిల్చి నెగ్గినాము. అది యుద్ధావసరం.

అట్టి శాంతిసమయంలో మన సంపదను పెంపుకుని సమభావంతో మెలగకపోతే ముందుకు పోలేము, బలపడలేము.

ఇంక ఒక దశాబ్దం కనీసం, యుద్ధ స్థాయిలో దేశాభివృద్ధికి పూనుకుంటేగాని మనం మనపై చెడ్డపూపుగలవారి తంత్రాలను పమ్ముచేయలేము.

మన మంత్రుల అవరాలిమాటాలు సైతం అప్పుడే స్థిరంగావుంటవి.

విహితుణను ఆకర్షించడానికి విరోధులను భయపెట్టడానికి కుంటువడని మన అభివృద్ధి అవసరం.

• • •

ఇందుకై ఇందిరా కాంగ్రెస్‌పార్టీ గట్టిగా పూనుకోవలెను. ఇంతవరకు ఆ పార్టీ చర్యలు ప్రగతిపూర్వకమే అయినప్పటికీ అత్యధికంగా నకారాత్మకం. అవి అవసరమే, కాదనము. కాని, కేవలం అభిమానాన్నేగాక ప్రజలవైపునుంది అదరణ, గాఢ విశ్వాసాన్ని పొందవలెను. ఎరుకు పొందవలెను? పైనున్న నాయకమణిమాత్రంకాదు, రాష్ట్ర స్థాయిలో,

—కొరవ 8 వ పేజీలో

అనుపమ త్యాగం!

తనబిడ్డ ఏడుపు వినిపిస్తే, సమరవీరులు దాగినస్థలం శత్రువుకు తెలుస్తుందని, విమోచనోద్యమానికి ముప్పువస్తుందని భయపడి ఆ శిశువు గొంతు నులిమిందొక బాంగ్లావీరమాత. ఆతల్లి ఆవేదనను చిత్రించగల వారెవరు? అజ్ఞాతయోధులలో అగ్రస్థానం ఆమెకులభిస్తుంది

భుట్టో - టి

'గారెలను తినువాడు గోవింటకొడ్తాడు, బారెలను తినువాడు పస్తాడయా' అన్నట్టి యింది యాహ్యాసురుని నిష్క్రమణ, భుట్టో కీరకుని అవతరణ! 'అల్ల మేలగింపరా కొడకా' అన్నారట ఒక తండ్రి. అంతటి వాడు భుట్టో. యాహ్యాఖాన్ స్థానంలో పాకిస్తాన్ అధ్యక్షుడయినాడన్నప్పుడు, సైనిక పాలకుడైనాడనప్పుడు రాబోవు రోజులకంటే గతించిన దినాలే మేలని పించింది

భుట్టో అపాదమస్తకమూ కారకద్వేషమే! ఇండియాకు అతడు గర్వశత్రువు! పాకిస్తాన్ భద్రతకు ఇండియా ఒక పెద్ద అవాంతరమని అతని దృఢవిశ్వాసం. అందుకే ఇండియాను ద్వేషించే చైనావాడి అతనికి ఆంతరంగికులేమోనా!

భుట్టో వయస్సు 43 సంవత్సరాలు. గత యెన్నికల్లో అతనిపార్టీ- పీపుల్స్ పార్టీ- పశ్చిమ పాకిస్తాన్‌లో బ్రహ్మాండమైన మెజారిటీతో గెల్చింది. అప్పట్నించీ 'ప్రజలకు నామీద గాఢమైన విశ్వాసముంది గనుకనే నేనే పాకిస్తాన్ నాయకుణ్ణి' అని భుట్టో ప్రకటించుకొంటున్నాడు. అయితే యాహ్యా పతనం తర్వాతగాని అయన సింహాసనాధిష్ఠుడు కాలేకపోయాడు. పశ్చిమ పాకిస్తాన్ యెన్నికల్లో భుట్టో పార్టీ గెలిచినట్టే, అప్పటి తూర్పు పాకిస్తాన్‌లో ముజీబ్ అవామిలీగ్ పెద్ద మెజారిటీతో గెల్చినా, రక్కాలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నెలకొనకుండా వుండేందుకు భుట్టోశతవిధాలా ప్రయత్నించాడు; ముజీబ్ నాయకత్వాన రక్కాలో ప్రభుత్వం యేర్పడితే రక్తపాతమవుతుందని గర్జించాడు.

అదానో పాకిస్తాన్ ప్రతినిధిగా ఇండియాపై విషంకక్కాడు; కోపోద్రిక్తుడై వున




అయూబ్, యాహ్యాలు మేలనిపించబోతాడు భుట్టో!

న్యసించాడు; సభనుండి నిష్క్రమించి తన విపరీత ధోరణిని వ్యవహరించుకొన్నాడు.

భుట్టో మంచివక్త. బాగా చదువుకున్న వాడు. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో, ఆక్స్‌ఫర్డ్ కాలేజీలో విద్యనభ్యసించాడు. లండన్‌లో లా పట్టభద్రుడై, 1958 లో కరాచీకివచ్చి ప్రాక్టీసుపెట్టాడు దేశవిభజన సమయంలో తలిదండ్రులతో అతడు బొంబాయిలో వున్నాడు. పాకిస్తాన్ అవతరణానంతరం కరాచీకి వెళ్ళిపోయాడు. అయినా ఇండియా పాస్‌పోర్టు మాత్రం వదలుకోలేదు.

—కొరవ 8 వ పేజీలో

దిట్టమైన కట్టడాలు: గ్రామ ప్రాంతం-I



వారం...వారం...

అమెరికాకు పరిస్థితి భలే కలసివస్తున్నది!

స్వల్పం నిజమైనది. స్వతంత్ర బాంగ్లాదేశ్ అవతరించింది. సజీవంగా వుంటే, పశ్చిమ పాకిస్తానీయులు కొత్తగా దుర్బుద్ధిగలిగి ప్రవర్తించకపోతే, ప్రపంచ ప్రజాభిప్రాయపు ఒత్తిడి మూలాన, షేక్ ముజీబుర్ రహమాన్ వదుటంలేని చక్ర

మావోయిస్టులారా!

భారత మావోయిస్టులారా! కనువిప్పు కలిగిందా? మావో మా ఛైర్మెన్ అంటారే, నిజం తెలిసిందా? తెలిస్తే అందరికీ తెలియజేయండి.

వర్తియై తన ప్రజలను అభ్యుదయ పథం వైపుకు నడిపిస్తాడు.

అదే, ఈ పరిణామానికై ఎంతటి మూల్యాన్ని చెల్లించారు బాంగ్లాదేశ్ ప్రజలు? కారకీయులు ఎంతటి మూల్యాన్ని చెల్లించాలి?

త్యాగశీలంతో, మహాపరాక్రమంతో, ఘోరమైన బలిదానంతో, అపూర్వమైన సాహసంతో ఈ పరిణామం సాధించడమైనది.

• • •

చారిత్రకమైన ఈ అధ్యాయంలో ప్రపంచపు రూపే మారిపోయింది. వేషధారులెవరో, సమయానికి సాయపడే వారెవరో తెలిసిపోయింది. పాలపోసి పెంచినంత మాత్రాన విషసర్పం తన స్వభావాన్ని విడవదనికూడా తెలిసింది. దుష్టులను, శిష్టులను సమానంగా ఆదరిస్తే కలిగేవిషమ పరిస్థితి ఎట్టిదో తెలిసిపోయింది. దుష్టశక్తిని నిశ్శేషం జేయడమే ఉత్తమంగాని దానితో రాజీపడడం ఉపద్రవకరమని తేలిపోయింది.

• • •

అమెరికాకు పరిస్థితి భలే కలిసివస్తున్నది. బంగ్-కై-షేక్ మహాశయుణ్ణి బలవరచి మావో చైనా ఉద్భవించేట్లు చేసుకున్నది. అంగట మళ్ళీ తాయ్‌వాన్ పక్షమై మావోచైనాను వీకొన్నది. పిల్లనాండింలో వెళ్ళి దిగబడి ప్రతిష్ఠను కోల్పోయింది. వర్ధిల్లే మావో చైనానే మండ జేసుకుని, తాయ్‌వాన్ను దిగబార్చి, పిల్లనాంలో నందివసు

—కొరవ 8 వ పేజీలో

గండవరం "మహారి"–ఎకరాకు 2½ పుట్లు!



'మహారి' వరి నెల్లూరుజిల్లాలో ఈ సంవత్సరం ఎక్కువగా సాగు చేయబడివుంది. ఖరీఫ్ 27 శేది నారుపోసి, సెప్టెంబరు 2 శేది నాటి, ఇప్పుడు కోత జరుగుతున్న గండవరం 'మహారి' పైరే పైచిత్రం. రైతు-అల్లూరు ముద్దుకృష్ణారెడ్డికూడా చిత్రములో వున్నారు. ఈ వరిలో 52 సెంట్లు కోసికొట్టగా 1 పుట్టి 6½ తూములు అయినదట. అంటే ఎకరాకు 2½ పుట్ల దామాషా అన్నమాట.

'పూసాక్రాంతి' వంగ

మూడురకాల మిశ్రమ మేలిరకం

పూసాక్రాంతి రకం వంగ ఇటీవలనే న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థచే విడుదల చేయబడింది.

పూసా వర్సల్ లాంగ్, హైబర్ పూర్, వైనాడ్ డ్వైంట్ అను మూడు వంగరకముల లోని మేలైన లక్షణములను కలిపి ఈ కొత్తరకం వంగ రూపొందించబడింది. దీని కాయలు లావుగా, పొడవుగా, మొసేటివాటి రంగులో ఎంతో ఆకర్షణీయముగా వుంటాయి. ఈ వంగమొక్కలకు ముళ్ళు వుండవు. ఈ వంకాయల లోపలికండ మెత్తగాను, ఎంతో రుచిగాను వుంటుంది.

కూరలు, వేపుళ్ళు, బజ్జీలు మొదలైన వాటిని తయారు చేయడానికి ఈ వంకాయలు తక్కిన రకాలకంటే బాగుంటాయి

—కొరవ 10 వ పేజీలో

ఒంగోలుజిల్లాకు అనుకూలమైంది

ఎం. సి. యు. 5 పత్తి

ఎకరాకు రెండువేలు నికరాదాయం!

1967–68 సం॥లో పి 216 × ఎఫ్. అను వంగడము వర్షాధారముపై మహారు 380 ఎకరములలో పండించబడినది 1968-69 సం॥ లో యిదేరకము 445 ఎకరములలో పండించబడినది. 1967-68 సం॥ లో వర్షము బాలాతక్కువ. అందువలన మెట్ట వరి, ముదురాకొన్న, పైరాకొన్న, పొగాకు కదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నది. ప్రతిపైరుమాత్రం పెట్టుకత్తుకొని ఖర్చులు పోను మహారు రు 750/- నుండి రు 1000/- వరకు ఆదాయము యిచ్చినది. అందువలన ప్రత్తిపైరు పెట్టుకత్తుకొనగల శక్తిగలదని నిరూపించగలిగినది.

ఎం. సి. యు-5 పంద రైతుల మోజు

1969–70 సం॥లలో క్రిష్ణా అను ప్రత్తి రకం 340ఎకరములలో సాగుచేయబడినది. ఆ సంవత్సరములో వర్షపాతము బాలా ఎక్కువగా యుండుటచే క్రిష్ణ అను రకము వంట కొంతవరకు పాడైపోయినది. ఎం. సి. యు. 5 అను వంగడము 1969-70 సం॥ లో మహారు 10 ఎకరములలో కొత్తగా సాగుచేయబడినది. ఈవంగడము ఎక్కువ వర్షపాతమునకు కొంతవరకు తట్టుకొని ఎకరమునకు మహారు 10 క్వింటాలుల వరకు దిగుబడి నిచ్చినది. ఈ రకము దూదికి క్రిష్ణారకము కంటె ధర ఎక్కువ వస్తుంది. ఈ రకం బాలా నాణ్యమైనది. అందుచేత రైతులలో ఈ రకము మీద బాలా మోజులిగినది.

ఎం. సి. యు-5 ప్రత్తి చీరాలకాలాకా, పర్చూరు, ఇంకొల్లు ప్రాంతములలో సిటి పారుదల క్రింద 1970-71 సం॥లలో 850 ఎకరములలో సాగుచేయబడినది. సిటి అధారముపై ఎకరమునకు 10క్వింటాలులనుండి 15 క్వింటాలుల వరకు పండించబడినది.

శ్రీ టి. వెంకటరమణారెడ్డి
(డిప్యూటీ డైరెక్టరు – వ్యవసాయశాఖ – ఒంగోలు)

ప్రత్తి వంగడములు

పి 216 యఫ్, క్రిష్ణా, ఎం. సి. యు-5, సువాకా మాయు సి ఐ లాండ్ అను వంగడములు యీ ప్రాంతములో సాగు చేయబడినవి. పైవంగడము లన్నింటి లోను యం. సి. యు-5 ఎక్కువ దిగుబడి నిచ్చింది. యీ రకము బాలా వాణ్యమైనది గూడాను. అందువలన 1970–71, 1971–72 సంవత్సరములలో దీనిని ఎక్కువగా పండించుటకు రైతులు ముందంజ వేసినారు.

ఖర్చులు

ఒక ఎకరము యం. సి యు-5 ప్రత్తి సాగుచేయుటకు మహారు రు 250/-నుండి రు 300/- వరకు రసాయనిక ఎరువుల క్రింద ఖర్చు పెట్టవలసివుంది క్రిమి సంహారక మందుల క్రింద ఎకరమునకు మహారు రు 450/- నుండి రు 550/- ల వరకు ఖర్చుండును. వ్యవసాయపు పాటు క్రింద రు 120/- నుండి రు 150/- వరకు వుండును. ప్రత్తిపైరు నుండి ప్రత్తి తీయుటకు కూలి క్రింద రు 150/- లనుండి రు 250/- ల వరకు ఎకరమునకు ఖర్చగును. మొత్తము మీద రు 1000/-లనుండి రు 1200/-లు వరకు ఎకరమునకు ఖర్చగును.

ఆదాయము

నీటి అధారముపై పండించు ప్రాంతములలో ఎకరమునకు సగటున 12 క్వింటాలులనుండి 15క్వింటాలులవరకు పండించబడుచున్నది. క్వింటాలు ఖరీదు కనిసము రూ 280/- నుండి రూ 350/- ల వరకు వుండును. అందువలన ఎకరమునకు రు 3000/- నుండి రు 4500/- వరకు ఆదాయము వచ్చుచున్నది. ఖర్చులుపోను రు 2000/- నుండి రు 3000/- వరకు ఎకరమునకు ఆదాయము వుండును.

ప్రత్తి తెచ్చిన మార్పు

ప్రత్తిపైరు రాకపూర్వము యీ ప్రాంతములో మిరప, దొరపొగాకు, వాటు పొగాకు విస్తారముగా పండించబడెడిది. మిర్చిపంటకు తెగుళ్లు ఎక్కువగుటచేత, మరియు దొరపొగాకు సరైనరంగు రాకపోవుటచేతను, వాటుపొగాకుకు ధర లేకపోవుటచేతను ప్రత్తిసాగుచేయుటకు అనుకూలపరిస్థితులు ఏర్పడినవి. ప్రత్తిపైరు ఎక్కువ పెట్టుకుగాని, అధికవర్షములకుగాని తట్టుకొనగల శక్తిగలది. ఈ పైరుకు మొగ్గ, కాయ, లాంచు పురుగుతప్ప అధికనష్టము కలుగజేయునవి ప్రస్తుతము ఏమియూలేవు. అందువలన రైతులందరూ పైనుదహరించిన పంటలను బాలాభాగం తగ్గించుచూ ప్రత్తిపైరుకు ప్రాధాన్యతను యిచ్చి సాగుచేయుచున్నారు.

సాగు వివరాలు

భూమిని ముందుగా నుంటకతో లి కలుపుమొక్కలు లేకుండా చేయవలయును. తర్వాత రెండుసార్లు నాగలితోలి భూమిని మెత్తగా దున్నవలయును. గొఱ్ఱుతో రసాయనిక ఎరువులను భూమిలో ఎదపెట్టవలయును. సాలుకు సాలుకు 38''లు, మొక్కకు మొక్కకు 18'' వుండునట్లు అమ్మతోలవలెను. ఒక్కొక్క పాదులో 3 లేక 4 విత్తనములను వేయవలయును. 4 కిలోల విత్తనములు ఒక ఎకరమునకు సరిపోవును. విత్తనముల ఖరీదు మహారు కిలో రు 1-20 ల నుండి రు 1-50 ల వరకు వుండును.

విత్తనంశుద్ధి

ప్రత్తి విత్తనములను వేదనికిలో తడిపి తినినతర్వాత బాగుగా విడిపోవునట్లుచేసి ఆ తడువరి 28 గ్రాముల అగ్రసావ్ అను మందులో 12 కిలోల విత్తనములను శుద్ధి

—కొరవ 10 పేజీలో



దిగుబడి నధికం జేసే గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు వాడితే, అధిక లాభాలు ధాయం.
ఎక్కువ పోషక పదార్థాలున్న గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు అన్ని రకాల పైర్లకు బాగా పనిచేస్తాయి, ఎందుకనంటే :
■ వాటిలో నత్రజని పూర్తిగా అమోనియా రూపములో లభించును. ■ వాటిలో ఉన్న భాస్వరాన్లం పూర్తిగా నీటిలో కరుగుతుంది. ■ అవి గుళ్ళు గుళ్ళుగా ఉండటం వల్ల అన్ని విధాలా అనువైనవి.
గ్రోమోర్ వాడటం వల్ల పంట దిగుబడి ఎట్లా పెరిగేది దేశం అంతటా వేలకు వేల రైతులు తెలుసుకున్నారు. మీరు కూడా గ్రోమోర్ వాడి లాభాలు సంపాదించండి!
గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 గ్రోమోర్ యూరియా 46-0-0
గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 20-20-0


చేనుకు చేవ
రైతుకు రొక్కం–
గ్రోమోర్
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లి.
మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులు మీకు దగ్గరలో వున్న ప్రైవేటు వారి ఎరువుల డిస్ట్రిబ్యూటర్ల వద్ద కొనండి.
AIYARS-CF. 138 REV. TL-AP

సర్వేపల్లి రోడ్డులో దోపిడి

నగ్నలైట్లమని బెదరించి కారులోని స్త్రీల నగనట్ర వొల్చుకొనిపోయినవుదంతం!

వెంకటాచలంనుండిపోయే సర్వేపల్లి రోడ్డులోని తిక్కవరప్పాడు సమీప ప్రాంతం దోపిడీలకు నిలయంగా వున్నట్లుంది; చాల ప్రమాదకరంగాకూడా కనబడుతుంది. ఆ ప్రదేశమేకాదు వెంకటాచలమే దొంగలకు, దోపిడీదార్లకు, తదితర నేరస్తులకు అనువైన కేంద్రంగా వున్నట్లు అనుకోవలసివస్తున్నది. ఆమధ్య నిడిగుంటపాళెం పోవడానికి వెంకటాచలం స్టేషనుమీద కూర్చునివుండిన ఒక ప్రయాణీకున్ని ఒకటాక్సీ ఎక్కించుకొని, తిక్కవరప్పాడు సమీపానికి పోయిన తర్వాత అతన్ని కుంగాతన్ని గాయపరచి అతని వద్దవున్న డబ్బు తీసుకొని అతన్ని రోడ్డువరిలో పారవేసిపోవడం జరిగింది.

జూలైలో-పుంగనూరు జూనియర్ కాలేజిలో లెక్చరరుగా పనిచేస్తున్న కె. సుబ్రహ్మణ్యం అనే నెల్లూరీయుడు భార్యా పిల్లలతో కాకినాడ-తిరుపతి ప్యాసింజర్లో పోతుంటే, వెంకటాచలం స్టేషన్లో క్రిందనుండే అతనిపెట్టె లాగేసి, దాన్నెత్తుకొని దుండగులు సర్వేపల్లి అడవిలోకి పరుగెత్తడం జరిగింది; రెండుమూడు వేల రూపాయల సొత్తు పోయింది.

ఈ విధంగా వెంకటాచలంలో, సర్వేపల్లిరోడ్డులో జరుగుతున్న దోపిడులు అసంఖ్యాకమనే చెప్పవచ్చు.

మొన్న 16 తేది జరిగింది మరీ ఘోరమైంది; సాహసవంతమైంది. 16 తేదిరాత్రి 8 గంటల సమయంలో శ్రీ వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డి కుమారుడు సంపత్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డిగారి పెద్దకోడలు, ఆమె కుమారుడు, పాపోలు వెంకురెడ్డి అనే ఆయన కారులో నెల్లూరు నుండి ఊదగాలికి పోతుండినారట. సర్వేపల్లి రోడ్డులో తిక్కవరప్పాడు సమీపానికి పోయేసరికి టైరు పంక్చర్ అయిందట. దాన్ని తీసేసి, వేరే టైరు తగిలించుకొంటున్న సమయంలో నలుగురు బాటసారులు అదారినపోతూ

పల్లెల వార్తావళి

పంక్చర్ అయిందాఅని అడిగారట; కారులోనివాళ్ళు అవునన్నారట. దాంతో ఆ నలుగురు రోడ్డున కొంతదూరం పోయి, వొంటినుండిన గుడ్డలన్నీ తీసేసి, డ్రాయర్లలో తిరిగివచ్చి, కారుమీద రాళ్లు విసరుతూ, సమీపించి తాము నక్సలైట్లమని బెదరిస్తూ, నగనట్రు వున్నవన్నీ మర్యాదగా ఇచ్చివేయమన్నారట. కత్తో, కత్తిలాంటి ఆయుధమో ఏదో చూపారనికూడా అంటారు. నక్సలైట్లు అనేమాట వినేసరికి కారులోనివారు వణికిపోయ్యారట. శ్రీనివాసులురెడ్డిగారి కోడలు మర్యాదేమి చెయ్యకండి అంటూ-రవ్వల కమ్మలు, రాళ్ల గాజులు, బొందుదారంతో సహా అన్ని నగలు, విలువైన చీరలున్నపెట్టె గుట్టుగా వారికి యిచ్చివేసిందట. ఇంకా ఏమున్నాయో చూడమన్నారట, ఆ దారిదోపిడిగాండ్రు. చూస్తామనిచెప్తూ, శ్రీనివాసులురెడ్డి కుమారుడు కారులోకి ఎక్కి స్టార్టు చేసి దబాయించుకొని వెళ్ళిపోయాడట.

రవ్వలకమ్మలే ఐదువేలు చేస్తాయంటారు. తక్కిన నగలు, గుడ్డలు రెండుమూడు వేల రూపాయలకు తక్కువుండవంటారు. అంటే మొత్తం ఏడెనిమిది వేలకుపైగా దోపిడి కావించిన్నమాట. రూ 2500 లు వుంచబడిన లెదర్ బ్యాగ్ ఒకటి కారు సీటుమీద పెట్టివుండినారట ఆ బిత్తరలో అది జ్ఞాపకంలేక ఇవ్వలేదట; లేకుంటే అదికూడా ఆ దొంగలకు అప్పగించి వుండేవారట.

శ్రీనివాసులురెడ్డి కుమారుడు సర్వేపల్లికి పోయి, ఇంకోకారును తోడు చేసుకొని వెంటనే పోలిస్ రిపోర్టుచేయగా, ఎస్. ఐ. శ్రీనివాసులు, తన కానిస్టేబిల్స్‌ను వెంటపెట్టుకొనిపోయి, ఆ రేతిరికే తిక్కవరప్పాడు, చుట్టుప్రక్క గ్రామాలన్నీ గాలించాడట. వారి అలికిడేలేదు. రూరల్ సర్కిల్ శ్రీరామమూర్తి, డి. ఎస్. పి. వగైరాలు కూడా పోయివచ్చారట. పోలిస్ దర్యాప్తు జరుపుతూనేవుంది; ఆచూకిమాత్రంలేదు.

ఇప్పుడుతెలియడంలో;ఆరాత్రి అల్లూరు రోడ్డు స్టేషనునుండి టిక్కెట్లు తీసుకున్న నలుగురు మద్రాసు వైపు వెళ్ళే రైలులో 7 గంటలకు వెంకటాచలంలో దిగినట్లు; మళ్ళీ రాత్రి 10 గంటల ప్రాంతంలో

—కొరవ 12 పేజీలో

కావలి తీరంలో భాఖీ బాంబు



కావలికి ఏడుమైళ్ళ దూరానవున్న చెన్నాయపాళెం మజరా పెద్ద పట్టపుపాళెం సముద్రపువొడ్డుకు 12 తేది కొట్టుకవచ్చిన బాంబు; ప్రక్కన నిలబడివున్నవ్యక్తి-దాని తనిఖీకి మద్రాసునుండివచ్చిన నౌకాదళానికిచెందిన అధికారి. 4½ అడుగుల పొడవు, 3 అడుగుల చుట్టుకొలత కలిగిన ఈ బాంబుమీద- MK. 4-REPD - BOMU 9-70- A. S.- LIGHT SM, K4 - 21206 అనే అక్షరాలున్నాయి. అభయుడు ఇది భాఖీబాంబు అని తేల్చారట.

సూళ్ళూరుపేట తాలూకా వాటమేడు తీరానికికూడా ఒక అడుగు పొడవుగలిగి, మూడు సిలిండర్లుకలిపి వెల్డ్‌చేసిన ఒక చిన్న బాంబులాంటి వస్తువు కొట్టుకొనివచ్చింది.

భారత-పాక్ యుద్ధంలో నెల్లూరుజిల్లా ఈ భాఖీబాంబులను చూడగలిగింది!

దేశరక్షణ నిధి

జిల్లాలో ప్రజల విరాళాలు

యుద్ధం ప్రజలను ఏకంచేసింది; పార్టీ, వర్గ, కుల, మతాలను మరపింపచేసింది; దేశాన్ని రక్షించుకోవాలనుకునే బాధ్యత తమదనే అభిప్రాయాన్ని దృఢంగా హృదయాలలో నాటింది. దాని ఫలితమే రక్షణ నిధికి విరాళాలు ప్రవహిస్తున్నాయి. ఇవి చిన్న మొత్తాలే కావచ్చు; విడివిడిగా పెద్దగా ప్రయోజనం లేకపోవచ్చు; కాని ఇందులో ప్రతిబింబించే ప్రజాచైతన్యపు విలువ లెక్క కట్టలేనిది, అదే దేశానికి కావలసింది.

యుద్ధం ఆగిపోయిందికాని, మళ్ళీ ఏ క్షణంలోనైనా ప్రారంభం కావచ్చు. పాకిస్థాన్ అధిపతిగా భారతద్వేషి భుట్టో కావడం భయసందేహాలను కల్గిస్తున్నది. అందువల్ల ఎల్లవేళలా ఎటువంటి పరిస్థితి

—కొరవ 11 వ పేజీలో

'జై జవాన్' టీ స్టాల్

చిట్టగుంట రైల్వేగార్డ్స్ అసోసియేషనువారు రైళ్లలో ప్రయాణించే భారత సైనికుల కోసం జైజవాన్ టీ స్టాలును పెట్టారు. ఈ స్టాలుకు 15 తేది డి. ఎస్. ఓ. ఇ. శ్రీ కె. నన్నాసిరావు ప్రారంభోత్సవం జరిపారు. వచ్చే పొయ్యే రైలుబండ్లలో వున్న జవానులకు టీ, ఫలహారాలు అందించి, వారిని పరామర్శించి; జై జవాన్, జై ఇందిర నినాదాలతో వారికి వీడ్కోలు చెప్తున్నారు. యుద్ధం ప్రజల్లో ఎంతటి దేశభక్తిని, చైతన్యాన్ని రగుల్కొల్పిందో చూడండి!

రక్షణనిధికి పి. ఆర్. క్లబ్ విరాళం



దేశరక్షణనిధికి పి. ఆర్. క్లబ్ (గూడూరు) పక్షంగా రూ 1116 ల చెక్కును ఆర్థికమంత్రి శ్రీ అనగాని భగవంతరావుకు అందజేస్తున్న క్లబ్బు కార్యదర్శి శ్రీ కె. సుబ్బరామిరెడ్డి

ఒంగోలు వార్తలు

ఇద్దరు మంత్రుల పర్యటన

మన మంత్రులకు దేశపరిస్థితులేం పట్టేట్టులేదు. యుద్ధంరానీండి, ప్రళయమే రానీండి - వారి పర్యటన కార్యక్రమాలు యథావిధిగా జరిగిపోవల్సిందే! కాకపోతే మాటవరసకు దేశం ప్రమాద పరిస్థితుల్లో వుంది; మీరంతా త్యాగాలు చేయడానికి సిద్ధంగా వుండాలి-అని హితోపదేశంచేసి పోతుంటారు విందులు, వినోదాలు, ప్రారంభోత్సవాలు, పూలమాలలు యేవీ తప్పిపోవు.

14 తేది మంత్రులు చెంచురామానాయుడు, గోపాలనాయుడు గార్లు పొదిలి, కనిగిరి, కందుకూరు తాలూకాల్లో పర్యటించారు. శాసనసభ్యులు కాటూరు నారాయణ స్వామి, రావిపాటి మహానంద, జి. ప. ఛేర్మన్ దిరిశాల రమణారెడ్డి, జిల్లాకలెక్టరు తదితర మంది మార్బలమంతా మంత్రుల వెంటనుండి, వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పొదిలి వద్ద క్రిష్టియన్‌పాళెం కరువు రోడ్డుకు మంత్రి గోపాలనాయుడు ప్రారంభోత్సవం జరిపారు. మల్లవరం వద్ద దొండ్లేరు వాగుకాలువ ఆనకట్టకు చెంచురామానాయుడు ప్రారంభోత్సవంచేసి; రాజుపాళెం, తుమ్మకుంట, సూదనకుంట, కుంచేపల్లి, ఉన్నగర్వాయపాళెం, మాదాలవారిపాళెం గ్రామస్థులకు యాభయ్యేసి రూపాయల జీవనభృతి ఋణాలు పంచారు. మల్లవరం, పాములపాడు పేదలకు భూముల పట్టాలిచ్చారు.

తర్వాత నారాయణస్వామి తేనీటి విందుతో సేద తీర్చుకొని, మోటారు లేబరు కార్మికులు తమజీతాలు, సర్వీసుల్లో జరుగుతున్న అవకతవకలను గురించి చేసుకున్న విన్నపాలు విన్నారు. పొదిలి సమితి పతి కాశిరెడ్డి, తాలూకాలో జరగాల్సిన కరువు పనులు, ఆరువు పనులను గూర్చి మంత్రులకు నివేదించుకున్నాడు.

జి. ప ఛేర్మన్ పిట్టికథలు!

ఒంగోలు జి. ప ఛేర్మన్ దిరిశాల రమణారెడ్డి అమాయకుడిలా కనిపించే అసాధ్యుడు తన దగ్గరికి ట్రాన్స్‌ఫర్ల సిఫారసులు మోసుకొచ్చే జనానికి పిట్టికథలు చెప్పి, పద్యాలు పాడి వట్టిచేతుల్తో పంపించేస్తాడట. వచ్చిన పని కాలేదన్న దిగులు తగలనీకుండా మరిపించి, మురిపించి సాగనంపుతాడట. మందివని! లేకపోతే ఈ సిఫారసు రాయుళ్ళ ధాటికి తట్టుకుని బ్రతకగలరా జి. ప ఛేర్మన్లు?

అక్కణ్ణించి బయల్దేరి మంత్రులు నరివారం కనిగిరిచేరి, సమితిరాజు గోళ్ళతిరుపతినాయుడు పెత్తనంక్రింద యేర్పాటైన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరూరిపాళెం హరిజన పాఠశాలకు, మాచవరం రోడ్డుకు ప్రారంభోత్సవాలుజరిపి, కనిగిరి పంచాయతి బహిరంగసభలో ప్రసంగించారు. బస్సు, లారీ యజమానులు పంచరత్నాల్లో సన్మానాలు పొడిగి, విజ్ఞప్తులతో సహా సమర్పించుకున్నారు. మోటారు కార్మిక సంఘం, తాలూకా కమ్యూనిస్టు సమితి మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు యేర్పాటు చేయాలని, కార్మికులకు కనీస సదుపాయాలు కల్గించాలని విన్నవించుకున్నారు. మాజీ శాసనసభ్యుడు పూలాసాహెబు, రావిపాటి మహానంద దేశపరిస్థితులనుగూర్చి మాట్లాడారు.

తర్వాత చెంచురామానాయుడు గారు దేశరక్షణకు ప్రజలు సర్వస్వం త్యాగం చేయడానికి సిద్ధంగా వుండాలని, ప్రభుత్వం ప్రజలకోసం ఖర్చుచేస్తున్న లక్షలధనాన్ని యే కొద్దిమందో అనుభవించకుండా ప్రజలు కనిపెట్టుండాలని అన్నారు. నాగార్జునసాగర్ కుడికాలువ పనుల్లో జరుగుతున్న అలస్యానికి విచారిస్తూ, కృష్ణనీర్లు ఒంగోలు, నెల్లూరు జిల్లాలకు రావాలని యెంతో ఆందోళన చేసిన యీ ప్రాంతంవారికి, నీళ్ళు అందడంలో జాప్యం జరుగుతుందని అన్నారు.

మోటారు కార్మికుల యిబ్బందులను తీర్చడానికి అధికంగా బస్సురూట్లను మంజూరు చేస్తామని గోపాలనాయుడు హామీయిచ్చారు. హైస్కూలు పూర్వ ఎస్. మునుస్వామి మంత్రులపైన ఆశువుగా పద్యాలుచెప్పి, సభను ఆశ్చర్యంలో ముంచేశాడు.

అక్కడికి ఒక్కరోజు కార్యక్రమాలు పూర్తిచేసికొని, రాత్రి కందుకూరుకుచేరి, భూమి తనఖాబ్యాంకు ఉపాధ్యక్షుడు, నిత్యయవ్వన విలాసపురుషుడు గరికపాటి సీతారామయ్య చేసిన విందుతో మంత్రులు

—కొరవ 11 పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

దొంగలు దొరికారు

16 తేది రాత్రి నర్వేపల్లి రోడ్డులో దోపిడి చేసిన దొంగలు నలుగురిలో మేకల నల్లరగయ్య అనునతను దొరికాడు. ఇతని తప్పరాళ్ళతివ్పట. మిగతా ముగ్గురు పరారీలో వున్నారట. వీరిలో యిద్దరు స్టూవర్టుపురంవాళ్ళట. నగలన్నీ కూడా దొరికాయట. గట్టిసాత్తు!

సెబాష్ పోలిస్!

ఘోరహత్య!

నెల్లూరు రూరల్ విద్యుత్ శాఖ లైన్‌మాన్ బాలచెన్నయ్యను, అసిస్టెంటు వైర్‌మాన్ దేవరాజులు 18 రాత్రి 8 గంటలప్పుడు కలివెలపాళెం సమీపం పల్లె పాళెంలో స్క్రూ డ్రైవరుతో పొడిచి చంపాడు. వరలక్ష్మమ్మంటె పెళ్ళరంగా బవాబు చెప్పగా, బాలచెన్నయ్య మందలించాడట. దాని ఫలితం ఈ ఘోరహత్య. రక్తసిక్త హస్తాలతో వచ్చిన హంతకుడ్ని గ్రామస్థులే పట్టిచ్చారు.

పాపం! బాలచెన్నయ్య 30-35 ఏళ్ల యువకుడు; భార్య, నలుగురు పిల్లలు.

కోవూరు వాటర్ వర్క్స్

3 లక్షల కోవూరు మంచినీటి స్కీముకు వేదాయిపాలెం వంతెన జనవరి 5 తేదీ ఉదయం శంకుస్థాపన చేస్తారట దీన్ని పబ్లిక్ ఎడు శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి హైదరాబాదునుండి తెల్పుతున్నాడు.

ఆత్మకూరు వద్ద బొగ్గేరు బ్రిడ్జి వేకు వ్యయం 2 లక్షలు మంజూరు చేసినట్లు శ్రీ జి. సి. కొండయ్య తెల్పుతున్నాడు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి 1-కి	830-00
దొంగనంబర్లు	,,	700-00
జి. ఇ. బి. 24	,,	630-00
ఎర్రశేనర్లు		630-00

ఎలక్షన్ ముచ్చట్లు

పాకిస్థాన్ యుద్ధం పోయింది; ఎన్నికల యుద్ధం ప్రారంభమైంది. దేశం దృష్టి బులెట్లనుండి బాలెట్ల వైపుకు మరలింది. యుద్ధ విజయంలో ప్రధాని ఇందిరమ్మ, ఆమెపార్టీ పలుకుబడి పరపతి ప్రతిపక్షాల వారు తలెత్తి చూచినా కనపడనంతటి వున్నత శిఖరాలకు పోయాయి. అందువల్లనే ఎన్నికలలో పోటీ పెద్ద సమస్యకాదు, కాంగ్రెస్ టిక్కెటు సంపాదించుకోవడమే పెద్ద సమస్యగా భావించబడుతున్నది. కాంగ్రెస్ టిక్కెట్ లభిస్తే, శాసనసభ్యులై పోయినట్లేననే అభిప్రాయం దృఢంగా ఏర్పడిపోయింది. అందువల్లనే ఇద్దరు స్వాములంతా కాంగ్రెస్ టిక్కెట్ల సంపాదనా ఆరాటంలో ఆసురసురలైపోతున్నారు.

నెల్లూరు జిల్లాకు సంబంధించి ఎన్నికల చిత్రం ఇంకా స్పష్టంగా కనపడడం లేదు. ఎవరు ఏగ్రూపో తెలియడంలేదు రాష్ట్రంలోని ఏ గ్రూపుతో ఎవరు చేతులు కలుపుతారు అనేదికూడా ఖచ్చితంగా చెప్పలేము. అంతా మసుగులోవుంది; అనిశ్చితంగా వుంది.

ఈసారి నెల్లూరుజిల్లా చిన్నదైపోయింది; పదకొండు శాసనసభ స్థానాలుమాత్రమే వున్నాయి. ఇందులో మూడు హరిజనసీట్లు పోతే, సాధారణస్థానాలు ఎనిమిది మాత్రమే. అగ్రనాయకుల విధానము, వైఖరి ననుసరించి ఒక స్త్రీకి, ఒక ముస్లింకు, ఒక వెనుకబడిన జాతులవారికి ప్రాతినిధ్యం ఇవ్వవలసిన పరిస్థితివస్తే, తక్కినవారికి ఐదుసీట్లుమాత్రమే మిగులుతాయి. ఇందులో రెడ్లు, కమ్మలు, బ్రాహ్మలు - ఇంతమంది పంచుకోవాలి! సోషలిజము, సెక్యులరిజముల నినాదాలు ఎంత తీవ్రతరమవుతున్నాయో; ఎన్నికలలో కుల, మత తత్వాలు అంతగా ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. మనం ముందుకు పోతున్నామో, వెనక్కు నడుస్తున్నామో కూడా తెలియడంలేదు.

అమధ్య ఒక పరిశీలకుడు నియమించబడి, అభ్యర్థుల విషయం హైదరాబాదులోనే కూర్చొని పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా ప్రతిపక్షంవారు గెల్చిన సీట్ల విషయం పరిశీలించడం జరిగింది. ప్రతిపక్షంంటె కాంగ్రెసేతరపక్షాలో, లేక కాంగ్రెస్ అభ్యర్థులు వోడిపోయిన సీట్లో తెలియదు. ప్రతిపక్షాలవైతే నెల్లూరుజిల్లాలో మూడేవున్నాయి-సర్వేపల్లి, నెల్లూరు, ఉదయగిరి. కాంగ్రెస్ ఓడిపోయినసీట్లయితే చాలావున్నాయి; అయితే అక్కడ గెల్చినవారు కాంగ్రెస్‌వారే; వారూ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోబడినవారే! అటువంటి స్థానాలదే సంకటస్థితి. ఓడిపోయినవారి క్లెయిమును కాదనడానికి లేదు; సిట్టింగ్ మెంబరనే అర్హతను త్రోసివేయడానికి లేదు.

నియోజకవర్గంవారీ అభ్యర్థుల పరిశీలనకు ముందు - జిల్లా రాజకీయాల స్వరూపాన్ని కొంత తెలిసికోవడం అవసరం. 1967 లో జిల్లాలో రెండేగ్రూపులు; అనం వారి వర్గం, వ్యతిరేకవర్గం. రాజకీయపార్టీలన్నీ ఈ రెండువర్గాలుగానే చీలి పోట్లాడుకున్నాయి. ఇప్పుడూ ఆనంవారివర్గంవుంది; స్థిరంగానేవుంది. పి. సి. గతించడం మినహా, ఈ ఐదేళ్ల కాలంలో ఈ వర్గానికి జరిగిన నష్టమేమీలేదు. కలిగిన లాభం, జి. వ. ఛెర్మెన్ గోపాలకృష్ణారెడ్డి, ఈ వర్గంవాడు కావడం. మేగోరె ఇప్పటివరకు ఆ వర్గంవాడనే లోకం అభిప్రాయపడుతున్నది. గత ఎన్నికల్లో బ్రహ్మాండమైన ప్రదర్శనాన్నే చూపగలిగిన అసంతృప్తివర్గం చిన్నాభిన్నమై పోయింది దాంట్లో అందరూ నాయకులైనారు; అదే దాని అనైక్యతకు కారణం. ఇప్పుడూ ఎవరిదారి వారిదిగా, ఎవరి ప్రయత్నం వారిదిగా వుంది. అదికాక ఈ గ్రూపువాళ్ళ పాతకాంగ్రెస్‌ద్వారా దెబ్బతిని, పునరావాసానికి తంటాలుపడవలసివచ్చింది. అంతేకాక ఈ గ్రూపులో భిన్న అభిమాన దురభిమానాలు కలిగినవారుకూడా వుండవచ్చు. ఈ విధంగా ఒక రూపంలో ఒక మార్గంలోలేదు ఈగ్రూపు. ఇప్పుడేమైనా అవసరార్థంగా మళ్లీ దగ్గరకు చేరటకు ప్రయత్నిస్తారేమో తెలియదు! సంజీవయ్యగారి ప్రాపు దొరికితే బహుశా అది జరగవచ్చు.

పాతవాళ్ళలో తమకు రాముగా విరమించుకునే వాళ్ళెవరూ కనపడడంలేదు. కొందరికి నియోజకవర్గాలే కరవయ్యేట్లున్నాయి. కోవూరునే తీసుకోండి వేమారెడ్డి వెంకురెడ్డిగారు సిట్టింగ్‌మెంబరు. అయన ఈసారి పోటీ చేయదలుస్తున్నారు. పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారికి కోవూరే మిగిలింది. రేబాల దశరథరామిరెడ్డిగారిని ఇక్కడే పోటీ చేయించాలని కొందరి అభిప్రాయం రేబాల దమయంతిదేవి చాల కాలంగా కోవూరుకోసం కాచుకొనికూర్చొని వుంది. వీళ్ల నలుగురూ కాంగ్రెస్ టిక్కెట్లు కోరుతున్నవారే; ఎవరికి లభిస్తుందోమరి! ఏ ఒక్కరికి లభించినా, తక్కినవారికి నియోజకవర్గాలులేవు.

అయితే పెళ్ళకూరు కోవూరు కాని పక్షంలో, ఆత్మకూరును అడగవచ్చునంటారు కాని మేము నమ్మము. ఆ నియోజకవర్గంతో ఆయనకు తలనొప్పి పట్టింది. రాజీనామా యిచ్చి బయటపడ్డాడు. మళ్ళీ పోతాడా? రేబాల దశరథరామరెడ్డిగారిని కావలికికూడా సూచించడం జరుగుతున్నది; అయనకూ అక్షేపణ లేదంటారు. వెంకురెడ్డిగారికి కోవూరు కాకుంటే, అడగదగిన వేరొక నియోజక వర్గంలేదు. అసలు అందరూ కలసి ఈయన్ను రిటైర్ కమ్మంటారా అనే అనుమానం కలుగుతున్నది.

గూడూరులో, ఏ పరిస్థితుల్లోను కొత్త కాంగ్రెసులో చేరకుండిన నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి చెన్నారెడ్డిగారి ద్వారా కాంగ్రెస్ ప్రవేశానికి, టిక్కెటుకు గట్టిగా కృషి చేస్తున్నట్లు ఒకవార్త. ఇక్కడ వేమారెడ్డి రామచంద్రారెడ్డి వున్నాడు. అయనకు మొదటి టరమే ఇది. అయనకు రెండవసారి ఇవ్వకుండవలసిన అవసరత లేమీ లేవు. అటువంటప్పుడు చంద్రశేఖరరెడ్డి కాంగ్రెస్ ప్రవేశానికి ప్రయత్నించడంలోని అభిప్రాయమేమిటో తెలియడంలేదు.

ఆత్మకూరు జి. సి. కొండయ్యగారికే రావచ్చు. సంజీవరెడ్డికూడా పి.సి.సి. పరిశీలకునితో ఆత్మకూరుకు కొండయ్య తగిన అభ్యర్థి అని సూచించాడంటారు. మర్యాద ఇచ్చి పుచ్చుకొనేది కాబట్టి - బహుశా కొండయ్య రాపూరుకు సంజీవరెడ్డి పేరు చెప్పి వుండవచ్చు. సంజీవరెడ్డికి నెల్లూరు కూడా మంచి సీటని కొండయ్య సూచించినట్లుకూడా తెలుస్తుంది. సంజీవరెడ్డి - కొండయ్య మాట్లాడుకున్నారని, దాని ఫలితమే ఈ సర్దుబాటని అనుకుంటున్నారు. కొండయ్య మాత్రం అదేమీ లేదన్నాడు. పెద్దవాళ్ళు రాజకీయవాదులు నిజంచెప్పే అలవాటుండదుగదా!

సంజీవరెడ్డి రాపూరులోనే పోటీ చేస్తాడనేది ఇంతవరకు ప్రచారమైన మాట. కాని ఉదయగిరికి పిలుస్తున్నారని, ఒకవేళ అక్కడికి పోయినా పోవచ్చునని కొందరి వూహ. అటువంటిదేమీ వుండదనుకుంటాము. ఉదయగిరికి కోటిరామయ్యచౌదరి ప్రయత్నంవుంది. ధనెంకుల పోటీవిషయం ఇంకా అనిర్ణయంగా వున్నదంటారు.

నెల్లూరుకు వెన్నెలకంటి రాఘవయ్యగారు దరఖాస్తు పెట్టుకున్నారు. సోషలిస్టుఫోరం అంతతో ఎల్. వి కృష్ణారెడ్డి ఎంతో ఆశతోవున్నాడు; ఆ అభిప్రాయంతోనే ఎన్నికలలో చాలఆర్భాటంగా కార్యకలాపాలు ప్రారంభించారు. ఆనం వెంకటరెడ్డిగారిని ఆయన అనుయాయులు అమితంగా ఒత్తిడిచేస్తున్నారని ఒకవార్త. ముస్లింగా తనకు ఇవ్వమని ఎస్. ఎ. ఖద్దూస్ అడుగుతున్నట్లుంది. ఇక్కడ జన సంఘం మాధవరావు వుండబోతాడు; లెఫ్ట్-రైట్ కమ్యూనిస్టులుంటారు. అందుకు 1967 వాతావరణం కాండవిస్తుందావిధి!

పాపిరెడ్డిగారి అభ్యర్థిత్వానికి ఎంత ప్రతిఘటనవుందో, అంత అనుకూలతా వుంది. అల్లూరుకు ఈయనే కాంగ్రెస్ అభ్యర్థి కాబోతాడని అంటారు.

ఈవారానికి శెలవ్!

— మా. రా. వ

అమెరికా ప్రయాణం



డాక్టరు వేమారెడ్డి దశరథరామరెడ్డి



శ్రీమతి సౌందర్య

మన కలవకూరు వెంకురెడ్డి (కె. వి. ఆర్.) అల్లుడు, కుమార్తె. దశరథరామరెడ్డి యం. బి. బి. యస్. డాక్టరు. ఉన్నతవిద్య-ఉద్యోగంకోసం సతీసమేతంగా 27 తేది జనవరి న్యూయార్క్ వెళ్తున్నారు. వీరికి మా శుభాకాంక్షలు.

విజ్ఞప్తి

31-12-71 తేదిన జరుగనున్న నెల్లూరు జిల్లా గ్రంథాలయ సభ్యుని ఎన్నికలలో గూడూరు తాలూకాకు నేను శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి వర్గీయునిగా నిలబడుచున్నాను. తాలూకాలోని గ్రామపంచాయతి సర్పంచ్‌లెల్లరు తమ పవిత్రమైన వోటునిచ్చి నా విజయమునకు తోడ్పడగోరుచున్నాను.

ఇట్లు భవదీయుడు:

ఉచ్చూరు నారాయణరెడ్డి,

సర్పంచ్, మన్నెంబాక పంచాయితీ.

మా ఖాతాదారులకు విజ్ఞప్తి

జాతీయ రక్షణనిధి సహాయార్థం

20-12-71 నుండి 5-1-72 వరకు స్పెషల్ వక్కపొడికి డీలక్సు వక్కపొడికి 1 కి॥ 1-కి 1 రూపాయ లెక్కన 3 పైసలు వక్కపొడికి 1 డజను 1-కి 0-50 పైసలు లెక్కన తగ్గించి అమ్మబడును. మా వక్కపొడి అమ్మకపు మొత్తంలో (లాభములో కాదు) 16-12-71 మొదలు 1-1-72 వరకు రు 100-కి 2½% అయిన మొత్తము ఇండియా ఆర్థిక శాఖ వారికి జాతీయ రక్షణనిధిక్రింద పంపబడును. కావున మా ఖాతాదార్లు ఈ సదవకాశమును ఉపయోగించుకొని జాతీయ రక్షణ నిధికి తోడ్పడవలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు,

నిర్మల నట్ పౌడర్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెని,

మేనేజింగు పార్టనరు: **బి. కొండారెడ్డి,**

ట్రంకు రోడ్డు, నెల్లూరు.

Phones; 795, 796. Grams: NUTPOWDER.

The Nellore Cooperative Spinning Mills Limited, Nellore.

CHIT TENDER NOTICE

No. I092/71. B Dated 22-12-71.

Sealed quotations are invited for the supply of the following Teak wood by the Managing Director, Nellore Cooperative Sppinning Mills Ltd., Opp. Industrial Estate, Nellore. The sealed quotation should reach this Office on or before 31-12-71 at 3-30 P.m. and the same will be opened at 4 P. m. on the same day.

"Best quality well seasoned teak wood free from knots in sizes suitable for doors and windows as approved by the Management of the Mills. Approximate quantity— 400 Cft.".

2) At the time of entering in to agreement earnest money deposit at rate of 2½% over the contract value is to be paid by challan remitted in to "Ordinary Current Account" of Nellore Cooperative Sppinning Mills Ltd., Nellore, in the State Bank of India, Nellore.

3) The Teak wood is to be supplied at the site of Workers Quarters of the Nellore Cooperative Spinning Mills within 10 (Ten) days from the date of entering into agreement.

4) The Managing Director reserves the right of accepting or rejecting the quotations without assigning any reason.

5) The Contract Form : K 2.

Y. KRISHNAMOORTHY,

Managing Director.



గూడూరు సమితి వేదికమీద, కుడివైపునుండి-ఎం. ఎల్. ఏ. వేమారెడ్డి రామచంద్రారెడ్డి, సమితిరాజా సి. సి. ఆర్. గోపాలరెడ్డి, పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి, ఆర్థికమంత్రి అనగాని భగవంతరావు.

గర్వకారణమైన సంస్థలు-

బాలకృష్ణారెడ్డి, జనార్ధనరెడ్డిగార్లకు గూడూరుసమితి సన్మానం-

ఆర్థికమంత్రి వగైరాల ప్రశంసలు

'వాకాడు సంస్థలను విమర్శించేవారు ఒక్కసారి వెళ్లి వాటిని చూస్తే పశ్చాత్తాప పడక తప్పదు. దేశం మొత్తం మీద యిలాంటి సేవాసంస్థలులేవని నేను గట్టిగా చెప్పగలను'- యీ మాటలు యెవరివో కావు; వాకాడు సంస్థలమీద యెత్తిన కత్తి దించకుండా వైరం వహించి వుండిన గూడూరుశాసనసభ్యుడు శ్రీవేమారెడ్డి రామచంద్రారెడ్డివి. 15 తేది గూడూరు సమితి కార్యాలయంలో ప్రపంచ యాత్రికులు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, జనార్దనరెడ్డిగార్లకు చేసిన సన్మానంలో సాక్షాత్తు రామచంద్రారెడ్డి పలికిన పసిడిపలుకులివి!

ఘనమైన సన్మానం చేశారు. సమితి రాజా సి. సి. ఆర్. గోపాలరెడ్డి 'యావత్ భారతదేశానికి గర్వకారణమైన వాకాడు సంస్థల నిర్వాహకులకు మేము చేస్తున్న యీ సన్మానం ఉడుతాభక్తి మాత్రమే' అన్నా, అది ఘనసన్మానమే. ఆర్థికమంత్రి శ్రీ అనగాని భగవంతరావుచేత సన్మానితులిద్దరికీ ఇద్దరు శాలువాలు కప్పించారు; పూలమాలలతో ముంచేశారు.

ఆ మధ్యాహ్నమే వాకాడు సంస్థలను చూచివచ్చిన భగవంతరావు పెద్దగా ప్రశంసించాడు; అభినందనలు కురిపించాడు. ఇంత పెద్ద సంస్థలు నిర్వహిస్తున్నప్పుడు విమర్శలు వుండకుండాపోవు; వాటికి నిరుత్సాహపడక, లోపాలను సరిదిద్దుకుంటూ పోవాలి; సమాజానికి వుపకరించే మనుషులను సంస్థలు అందించాలి- అన్నాడాయన.

మేగోరె-ఉన్నతాదర్శంతో నిర్వహింపబడుతున్న వాకాడు సంస్థలమీద గోబెల్సు ప్రచారం లేవదీయడం మంచిదికాదని మందలించారు. వాకాటి రమణారెడ్డి, పెసల గురప్పశెట్టి మాట్లాడారు.

బా. కృష్ణారెడ్డిగారు తమసంస్థలు దైవబలంతో నిర్వహింపబడుతున్నాయని; విదేశాల్లో వికలాంగులకు, అనాథలకు జరుగుతున్న సేవ ఆశ్చర్యంగా వుందనీ; సంఘసేవకునికి విదేశాల్లో గొప్పగౌరవముందని అన్నారు.

జనార్దనరెడ్డి- మా భవిష్యత్ ప్రణాళికలకు ఒకరూపం యివ్వడానికి విదేశ పర్యటన యెంతగానో వుపకరించింది అంటూ తమ పర్యటనానుభవనాలను సుదీర్ఘంగా, ఆసక్తికరంగా చెప్పాడు.

సి. సి. ఆర్. గోపాలరెడ్డి వందన సమర్పణం చేశాడు. —మా. వి.

జిల్లా కేంద్ర గ్రంథాలయం-

19 యేళ్ల బాడుగింటి కాపురంతర్వాత సొంతయింటిని సంపాదించుకున్నది!

గాంధీజీ నెల్లూరు వచ్చినప్పుడు రేబాల పట్టాభిరామరెడ్డిగారి రాచనగరును బోలిన సుందర మందిరంలో విడిది చేశాడట. ఆనాటి వైస్రాయిలకు కూడా అది విడిది గృహమైందట. అంతటి చరిత్ర గల్గిన ఆ భారీ భవనం ఇప్పుడు పుస్తకాలయమైంది; జిల్లా కేంద్ర గ్రంథాలయానికినెలవైంది; సార్థకత చెందింది; స్వర్గీయ పట్టాభిరామరెడ్డి సతీమణి శ్రీమతి సుజాతమ్మ వితరణకు, వదాన్యతకు నిదర్శనంగా నిల్చింది. దాదాపు 3½ లక్షలు చేసే ఆ భవనాన్ని సుజాతమ్మగారు లక్ష రూపాయలకే జిల్లా కేంద్ర గ్రంథాలయానికి యిచ్చింది. అందుకు కృతజ్ఞతా సూచకంగా దానికి 'రేబాల పట్టాభిరామరెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయం' అని నామకరణం చేశారు. దాదాపు ఆరేడు నెలల క్రితమే ఆ భవనంలోకి గ్రంథాలయం సరంజామా అంతా తరలించబడ్డా, శాస్త్రోక్తమైన హంగమాలతో ప్రారంభోత్సవమంటూ జరుగలేదు గనుక, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీ నాగిరెడ్డి హరిశ్చంద్రారెడ్డి 22 తేది ఆ తతంగం కూడా పూర్తిచేయించాడు. మేళతాళాలు, బొట్ల అర్చాటాలు, పూర్ణకుంభం, పన్నీరుసుగంధాలు, షామియానా పందిళ్ళు, జగజ్జేగీయంగా వెలిగే విద్యుద్దీపాలంకరణలతో పెద్దసైజు పెళ్లిలాగా చేశాడు హరిశ్చంద్రారెడ్డి. ప్రవేశోత్సవం జరపాల్సిన సరికొత్త తెలంగాణా మంత్రి మదనమోహన్ రాకపోవడంవల్ల, ఆ పని శ్రీ ఆనం సంజీవరెడ్డి చేసి, సభకు అధ్యక్షత వహించారు.

హరిశ్చంద్రయ్య స్వాగతం తర్వాత మరుపూరు కోదండరామరెడ్డి 'పట్టాభిరామరెడ్డి దివ్య స్మృత్యర్థంగా ఏర్పడిన ఈ గ్రంథాలయం, ఇంద్రసభనుండి ఒకఖండం పీడి ప్రాలిందాఅన్నట్టుంద'న్నారు. ఆం. ప్ర గ్రంథాలయ సంఘ కార్యదర్శి పాతూరి నాగభూషణం - వర్ధమాన సమాజం నిర్వహణలో వున్న పురాతనమైన తిక్కన గ్రంథాలయానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలన్నారు.

సంజీవరెడ్డి-సుజాతమ్మ వదాన్యతను, హరిశ్చంద్రారెడ్డి కార్యదక్షతను అభినందించి, ఆయన యల్. యం. వి. తిక్కన రాజకీయాలన్నీ వదలుకొని గ్రంథాలయ సంస్థకే అంకితంకావాలన్నారు; మంచి సేహా! జిల్లా గ్రంథాలయసంస్థ మొట్టమొదటి అధ్యక్షుడు శ్రీ పి.సి. సుబ్బారెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

తర్వాత శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి స్వర్గీయ రేబాల పట్టాభిరామరెడ్డి చిత్రపటాన్ని- శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి ఆనం వెంకటరెడ్డిగారి చిత్రపటాన్ని, ఆవిష్కరించి వుపన్యసించారు.

నూతనభవన ప్రవేశోత్సవ సందర్భంగా వెలువరించబడిన 'విశేషసంచిక'ను రాష్ట్ర గ్రంథాలయశాఖ డైరెక్టరు శ్రీ కె. వి. వి. సుబ్బరాజు రిలీజ్ చేశారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయం 19 యేళ్ళు బాడుగింటి కాపురంచేసి, యీనాటికి సొంతయింటిని సమకూర్చుకొన్నది. హరిశ్చంద్రారెడ్డి దీక్షతో దక్షతతో పనిచేసి, గ్రంథాలయ సంస్థకొక సమగ్ర రూపం సంతరించి తనఅధ్యక్ష పదవికి సార్థకత తెచ్చుకొన్నాడు; అభినందనీయుడయ్యాడు.

మాటకచేరి

(2వ పేజీకొరవ)

వార్తగనుక యింతగా ఆడిపోసికుంటున్నావు- అని పాఠక మహాశయులు అడగవచ్చు. కాని దీని పూర్వాపరాలు చెరిజా వేసికొనిచూస్తే, చాలా సంగతులు తేల్తాయి.

మొట్టమొదటిది- ఈలెక్చరర్లు చలపతిరావు గోత్రికులు కావడం! అది కేవలం యాదృచ్ఛికమైతే కావచ్చుగాని, త్రోసివేయలేని నిజంమాత్రం అవుతుంది. పోతే ఈ లెక్చరర్లకు వెంకటగిరి కాలేజిలో దొరకని సేఫ్టీ యేమిటో అంతుబట్టడంలేదు. జవహరు భారతి వీళ్ళకేమైనా ప్రత్యేకంగా సేఫ్టీ పత్రాలను యిచ్చిందా?

కావలి కాలేజీనుండి మూడేళ్ళ లీన్‌తో వెంకటగిరి కాలేజి ప్రిన్సిపాల్‌గా వచ్చిన వై. వి. ని గడువు పూర్తికాగానే మాతృసంస్థకు సరెండరు చేసింది వెంకటగిరి కాలేజికమిటి. అది తప్పని ఆయనే అనడంలేదు. ఆయన మనస్తాపమంతాయేమిటంటే- ఒక కాలేజి ప్రిన్సిపాల్‌ను సాగనంపదలచుకున్నప్పుడు, అందుకొక గౌరవనీయమైన పద్ధతంటూ వుందికదా; అదేమీ ఆచరించకుండా చాలా మొరటుగా 'నిన్ను వదలుకొంటున్నాం' అనడం మర్యాదా; భావ్యమా అంటాడు ఆ మాటతో నేనూ ఏకీభవిస్తాను. కాబట్టి వై. వి వుదంతానికి, సేఫ్టీ మంత్రానికి సంబంధం గోకులాష్టమికి, పీర్లపండక్కివున్న సంబంధమే నన్నమాట!

ఇక, తమ సేఫ్టీకి ముప్పు వాటిల్లే ప్రయత్నాలు కమిటీవారు యేవైనా, ఎప్పుడైనా చేశారా అంటే, వై. వి గారు నిష్క్రమించే వరకూ అలాంటి ఆరోపణలే లేవు ఇప్పుడాయన వెళ్ళిపోయారు గాబట్టి వీళ్లకు సేఫ్టీలేకపోయిందా? అంటే ఆ సేఫ్టీ అనేది వై. వి. గారు వుంటేనే వుంటుందన్నమాట!

తేలిందేమిటంటే- యిదంతా కేవలం ముఠాతత్వంతో జరిగిందేగాని, సేఫ్టీగిఫ్టీ కోసం కాదని! వై. వి. గారి అనుకూల వర్గం, తమనాయకుడితోపాటు- రాముడి వెంట లక్ష్మణుడిలా- వెళ్లిపోయిందన్నమాట. అంటే యీ లెక్చరర్లు యింతకాలం తమనాయకుడి క్షేమాన్నే దృష్టిలో పెట్టుకొని కాలేజిలో పనిచేశారుగాని, సంస్థ అభివృద్ధిని త్రికరణశుద్ధిగా కోరుకోలేదని అనుకోవల్సివస్తూంది.

'మాకు నచ్చలేదు, వెళ్ళిపోయాం' అని వాళ్లు ఐదుగురు అనవచ్చు; ఆ స్వేచ్ఛ వారికివుంది. కాని, యిప్పుడిప్పుడే కాలూని నిలబడుతున్న కాలేజిమీద, 'ఇది మా తాజ్ మహల్' అని వెంకటగిరీయులు అభిమానంతో చెప్పుకుంటున్న సంస్థమీద అది యెంత దుష్ప్రభావాన్ని కల్గిస్తుందో ఆలోచించండి!

గమనించదగిన మరొక సంగతి- ఆ ఐదుగురికీ కావలి జవహరుభారతి కాలేజీల్లో వుద్యోగాలిచ్చేసింది! అంటే ఇదంతా ప్లాన్‌గా జరిగిందన్నమాట!

రండి! చేరండి!

15 రూపాయలకే సోఫాకంబెడ్ పొందండి!



మిత్రా ఎంటర్‌ప్రయిసెస్

15/517 ఆర్. ఆర్. స్ట్రీట్,

ట్రంకురోడ్డు - నెల్లూరు.

నాణ్యతకు మన్నికకు, పేరుపొందిన

"ఆల్లారాం" స్టీలుబీరువాల ఏజంట్సు.

డీలర్సు: సోఫాకంబెడ్సు. పోల్డింగు కుర్చీలు డైనింగ్ టేబిల్సు యితరములు:

నాల్గవస్కీము 20-1-1972

తేదినుండి ప్రారంభించబడును.

ఈ స్కీములో 100 మంది మెంబర్లు కలరు. ప్రతినెల 1-కి రూ. 15 వంతున 14 నెలలు చెల్లించవలయును. ప్రతి నెల 11 తేది "డ్రా" జరుపబడును. ప్రైజు వచ్చినవారికి వెంటనే రూ. 210 విలువగల సోఫాకంబెడ్ యివ్వబడును. వారు మిగతాపైకం చెల్లించనవసరంలేదు. మిగిలినవారికి 14 నెలలు పూర్తికాగానే మెంబర్లనుండి యేలాంటి కమీషను తీసుకొనక పూర్తిమొత్తము రూ. 210 సోఫాకంబెడ్ యివ్వబడును. సోఫాకంబెడ్ విడుమానముల తరువరిగాని లేక రూ. 100 అడ్వాన్సుకట్టిగాని తీసికొనవచ్చును.

ట్రాక్టరు కంట్రోలు ఆర్డరు

మేము ఇందుమూలంగా తెలియచేయునదేమనగా గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు ఖాతాదారుల ట్రాక్టరు ఆర్డర్లు తిరుగా రిజిష్టరు చేసికొనుటకు కాలపరిమితిని 31-12-71 తేదివరకు పొడిగించారు. కంట్రోలు ఆర్డరు అమలుకురాకముందు మావద్ద రిజిష్టరు చేసికొనివున్న ఖాతాదారులు వారియొక్క ఆర్డరును రూ 1,000 లు పాస్‌బుక్‌తో పైతెలిపిన తేదీలోగా తిరుగా రిజిష్టరు చేసుకోవలెను. ఈ పాస్‌బుక్‌లు మాపేరున తాకట్టు వుంచవలెను. గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు 10-11-71 తేదినుండి డిపాజిట్టు మొత్తమును రూ 500 లు నుండి 1,000 రూపాయలకు పెంచినారు. కాబట్టి 19-11-71 తేదీనగాని దరిమిలాగాని మావద్ద రూ 500 లకు పాస్‌బుక్‌లో డిపాజిట్టు చేసినవారు 15 రోజులలోగా వారియొక్క మిగతా 500 రూపాయలు డిపాజిట్టును పోస్టాఫీసులో చెల్లించి వారియొక్క డిపాజిట్టు 1,000 రూపాయలు వుండునట్లుచూడవలెను. దీనికి సంబంధించి మావద్దవున్న ఖాతాదారుల ఒరిజనల్ పాస్‌బుక్‌లను ఆఫీసువేళలలో తీసికొనవచ్చును.

యం. జి. బ్రదర్స్,

సొగతోట, నెల్లూరు. ఫోను: 306

స్పెన్సర్ కంపెనీవారి సోడాలు, స్వీట్‌డ్రింక్సు లభించుచోట్లు

హోటల్ అజంతా — ట్రంకురోడ్డు

పూర్ణా షో రూమ్ — సుబేదారుపేట

హోటల్ స్వప్న — ట్రంకురోడ్డు

శ్రీ లక్ష్మి కూల్ డ్రింక్సు — లీలామహల్ రోడ్డు

డిస్ట్రిబ్యూటర్సు:- ఫోన్ నెం. 977.

దీ నెల్లూరు యునైటెడ్ ఏజన్సీస్

(కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ యెదుట)

16/118, ట్రంకురోడ్డు - నెల్లూరు.

రేట్లు:

స్పెన్సర్ సోడా 0-60

స్వీట్ డ్రింక్సు: జింజర్ బీర్-ఇండియన్ టానిక్-ఐస్క్రీమ్ సోడా-లెమనేడ్-కోలా-గ్రేప్‌జూస్-మ్యాంగోజూస్-ఆరంజిజూస్-పైనాపిల్ జూస్ 0-70 పై.

శివారెడ్డి పద్యాలు

ఓదార్పు

కానివేళ కొన్ని కష్టాలు వచ్చాయి,
వెంగళ పెట్టుకోకు బంగళాను
గూర్చి, ఆ ల్లవల్లుగల్ల యూహ్యాలాన!
పోతపోని బ్రహ్మ వ్రాతకాని!

మా ప్రధాని పేరు మార్మోగిపొయ్యింది,
యిండియా ప్రతిష్ఠ యినుమడించె
నీవు కారణమున్, నినుబోలు మిత్రుండు
హితుడు గూడదు మాకు యిండియాకు!

చెవనలయ్య నీకు చేయూతని య్యొద్దు,
నిక్సనయ్య మైత్రి నెరవవద్దు,
నీకెగాదు, ఏడు లోకాలు వొకటైన
మమ్ము నిగ్రహించు మాటల్ల.

బదులు ప్రకటన

జమీన్ రైతు 17-12-71 తేదిన పత్రికలో నా భార్య అన్నదాత కామేశ్వరమ్మ పేర నన్నుగురించి ఒక ప్రకటన పడివున్నది. అందలి సంగతులు అబద్ధములు. నాకు మతి స్థిమితములేక తిరుగుచున్నదిగాని, యితరుల దురద్దేశముతో నావల్ల పత్రములు పుట్టించుకొనుచున్నదిగాని, నాకు అప్పులు లేవు అనటంగాని ఎంతమాత్రము నిజము కాదు. నేను అనారోగ్యమువల్ల డాక్టరు కె. వెంకటనారాయణగారి హాస్పిటలులో 15 రోజులుగా చికిత్సపొందు చున్నాను. నా మేనకోడలు అయిన వరిగొండ గ్రామ కాపురస్తురాలు పొందుగుల రామశేషయ్య భార్య లక్ష్మమ్మకు దు 2-51 టు మాగాణి భూమి 50 అంకణములలో పూరియిల్లు, ఖాళీస్థలమున్ను, యీ నెల 12 తేదిన సెటిల్‌మెంటు పత్రమువ్రాసి 16 తేదిన రిజిష్టరుచేసి యిచ్చియున్నాను. ఇది తనకు సమ్మతముకానందున నా భార్య నన్నుగురించి లేనిపోనివి కల్పించి అబద్ధపు ప్రకటన చేసియున్నదని భావించు చున్నాను నేను లోకులకు అనగా వరిగొండ కోఆపరేటివ్ సొసైటీకిన్ని, ముక్కాల జానకిరామయ్యశెట్టికిన్ని గండవరపు సుందరరామిరెడ్డిగారికిన్ని, కోడూరు కోటారెడ్డిగారికిన్ని వగైరాలకు షుమారు 5, 6 వేల రూపాయలు బాకీవుండుకొని యున్నాను. ఆస్థి నాదికాని, నా భార్యది కాదు. ఆమె జీవనోపాధికిమాత్రమే అది కారము. నా ఆస్థినిగురించి నా యిష్టప్రకారము వ్రాయుటకు నాకు సంపూర్ణమైన అధికారము వున్నదని యీ వ్యక్తంది కి తెలియచేయుచున్నాను.

అన్నదాత సీతాపతిరావు,
రేబాల.

Phone No. 1055

శ్రీ బాలాజి మ్యాచ్ ఇండస్ట్రీస్

4/126 ముకుందాపురం,
నవాబుపేట - నెల్లూరు-2.

పైకంపెనీచే తయారుచేయబడిన అగ్గిపెట్టెలు ఈ దిగువ ధరప్రకారం విక్రయించబడును.

లిల్లీప్లవర్ కెటిల్ క్యాట్, ఏరో ఫైట్ బ్రాండు

అగ్గిపెట్టెలు:
5 గ్రోసులుగల 1 బండు ధర: రూ. 35-00 లు.
50ల అగ్గిపెట్టె ధర: 0-07 పై.

కాంటినెంటులయ్యె కస్మీరుగారిస్తె,
మాటయిచ్చెగాంధి మరుగుబోస్తె
తరమలేక బయట తంటాలు బడ్డాము
మేముగూడ, మాది మెతకమనసు!

పాకిస్తాను యింత్య యేకంగ వుంటుంటె
చెయ్యిచెయ్యి గలిపి స్నేహితుల్ల,
దీరి అమెరికాల చేయూత అక్కర్ల
మాస్కో ఫ్రండు ఏక్పు మనకుబల్ల.

అజయమ్ము జయము అవి ప్రకృతిసైజాలు
వోడినోడు గెలిచినోడు యిద్ద
రొకటె తండనమున, వొరిగెది ఏమిల
దీన యూహ్యలాన! దిగులువడకు.

జి. ర. నం సన్మానసభ

కవులు రకరకాల కవయిత్రులొద్దారు
వందలాది సభకు వచ్చెహెచ్చె
గంటలాది ఎన్నొ గద్యాలు పద్యాలు
రాశిబోసినారు శీసుకొచ్చి!

రామాయణాలు వ్రాసిన
స్వాముల కిద్దఱకు పట్టుశాల్వలిచ్చి యెం
తో మర్యాద నొసంగెను
ఆ మానసభ పొగడదరమె ఆ వైభవముల్

శ్రీరామభద్రు శుభకర
చారిత్రము వెయ్యిసార్లు జదివిన విన్నా
తీరదు ఆశ, పదేపది
కోరక విన బుదువ, రోజుక్రొత్తే అదియున్

బంగ్ల పేరుజెప్పి బాగానె యేకారు
యిండియ దొరతనాన్ని నిండుసభలో,
ముఖముదెలియునోల్ల మొక్కంటి కల్ణోల్ళ
పజ్జమూతలొళ్ళు ఎవరొ కవులు!

విందుభోజనాలు వివరించితె తప్పు,
కలిగినోల్లా చేయి గల్పితెతప్పు,
చెవనలెయ్యపేర చేదోయిముకులిస్తె
తాము తుడుముగొడితె తప్పుగాదు!

సత్కారించకపోతె, సన్మానమిటోతె
కలెక్కెరు పిమ్మె కవి శివయ్య

సాకబెత్తుగాడు నాకెందుకంటాడు!
ముందుకాలకొడు ముట్టుకోడు!

అదుల స్వబ్రహ్మణ్యము!
యీ కవి రచయితలు నీకు యెంతోబా!
డాకిలోనికి చెల్లిగ
చేతాను వాకపద్దతిన్ని చెయిడోడిస్తా.

రేగుంటపాడు మృతి

అవర రామదాసు అనమాలసుబ్రామ
రెడ్డి చయ్యి ఎంతపెద్దవార్త!
సిద్ధిపొందినాడు చేరాడు మోక్షసా
మ్రాజ్యమునకు, తిరిగి మళ్ళిరాడు!

భుట్టో

(3 వ పేజీకొరవ)

కుండా, భారత పొరుగుగాకూడా కొనసా గాడు. అందుకు కారణం పాకిస్తానులో రాజకీయంగా ఆధిక్యద్దికి రావాలనే కాంక్ష వున్నా, బొంబాయిలోని తన ఆస్తిపాస్తులను విడిచిపెట్టుకోలేక పోవడమే!

అయూబ్ హయాంలో భుట్టో బాగా వెలుగులోకి వచ్చాడు. అయూబ్‌కు ముఖ్య సహాదారుడుగా ఇండియా మీద ద్వేషమెత్తాడు. చివరికి గురువునే విమర్శించను మొదలు పెట్టాడు. తాష్కెంట్ ఒప్పందంలో అయూబ్ పొరబాటు చేశాడని దుయ్యబట్టడంతో అతను రాజకీయంగా అజ్ఞాతవాసం చేయవలసి వచ్చింది.

రాజకీయ నాయకుడికి వుండవలసిన సల్లక్షణాలు, దుర్లక్షణాలు అన్నీ భుట్టోలో గూడుకట్టుకొని వున్నాయి. మంచి రచయిత. 'మిత్ ఆఫ్ ఇండిపెండెన్స్'అనే పుస్తకంలో అతను ప్రపంచ రాజకీయాలను వాస్తవ దృష్టితో పరిశీలించిన విధానం ప్రశంసనీయమైంది.

తాను పెద్ద సోషలిస్టునని అతని నమ్మకం. తన వుద్దేశాలు నెరవేరడానికి యెన్ని తప్పుడుదారులు త్రొక్కడానికైనా అతడు వెనుకాడడు.

నిజానికి భుట్టో పాకిస్తానును మంచి దారిలో నడిపే నాయకుడు కావల్సిన వాడు. కాని దురదృష్టవశాత్తు కల్పితపు బుద్ధి, కొంచెపు ఆలోచనలు, ద్వేషపూరితమైన మనస్సు, ఇతరులను కించపరచే ఆవేశం-యివి అతన్ని పెడదారి పట్టించాయి. మంచి నాయకుడు కాదగినవాడు వినాశకారిగా రూపొందాడు. భుట్టో నాయకత్వంలో పాకిస్తాన్ ఇండియా దగ్గరికి వచ్చే అవకాశాలులేవు.

అమెరికన్ పత్రిక 'న్యూయార్క్ టైమ్స్' సంపాదకీయంలో - "పశ్చిమ బెంగాల్‌ను పోగొట్టుకొన్నామన్న 'జాన్ని యుద్ధోన్మాదులు గుర్తించేట్టు చేయడం పాక్ నాయకుల ముఖ్య కర్తవ్యం. షేక్ ముజిబుర్ రహ్మాన్ తదితర బంగ్లా నాయకులతో, ఇండియాతో పాకిస్తాన్ స్నేహ సంబంధాలు నెలకొల్పుకోవడం, దానికోసం కృషిచేయడం భుట్టో తక్షణకర్తవ్యం" -అని వ్రాసింది. ఈ నిజాన్ని భుట్టో గుర్తిస్తాడనే నమ్మకం కలగడంలేదు!

వారం..వారం..

(3 వ పేజీకొరవ)

వుతో వెలువలికి వచ్చే మార్గాన్ని అమెరికా అన్వేషిస్తున్నది.

ఆరునెలలు సహవాసం చేస్తే వారు వీరవుతారు, వీరు వారవుతారు. అంతకు లోపలనే అమెరికా-చైనాలు ఏకమైనవి. ప్రజాస్వామికానికి రక్షకభటుడై వర్ధిల్ల గోరిన అమెరికా, జ్వాలాముఖియైన కమ్యూనిజానికి వ్యతిరేక గాదలిచిన చైనా-రెండూ దగ్గరి చుట్టములై ఒక కోటిమంది నరహత్య గావించి, మరొక కోటిమందిని క్రూరంగా తరిమికొట్టిన ఒక హంతకుని పక్షంగా నిల్చి (సర్వ ప్రపంచ సవజ్ఞన) పోరినవి!

వీరు ప్రగల్భించిన ఆదర్శములేమైనవి? బుగ్గిలో కలిసినవా?

భారత - సోవియట్ యూనియన్ స్నేహ స్పెషల్ సంబంధం స్థిరపడిపోయింది. ఐతే, శాంతి సమయంలో ఈ సంబంధాన్ని స్థిరపరుచుకోవడంలో ఉభయపక్షాల కౌశలం పరిశీలింపబడుతుంది.

లోగా, మేము సూచించినట్లుగా, తృతీయ ప్రపంచానికి నమూనాగా భారత రాజ్య పద్ధతిని సోవియట్ యూనియన్ హృదయపూర్వకంగా స్వీకరిస్తే, ఆఫ్రా సియా - లాటిన్ అమెరికా ప్రాంతాలలో ఉభయ రాజ్యాలు కలిసి మెలకువతో వర్తించి అటు అమెరికానూ, ఇటు చైనానూ ఆవలకు నెట్టివేసి ఆ ఖండ-ఖండాల ప్రజా కోటియందు బ్రహ్మాండమైన పలుకుబడిని సాధించవచ్చును. ఇక ప్రగతికి ఇదేమార్గం.

బాంగ్లాదేశ్‌లో పాక్ శక్తులు లొంగిపోయిన తరువాత, ఇంకా పోరాడుతాం ఇతర రంగాలలోనని యాహ్యాఖాన్ చేసిన ప్రకటన వినాశకాలే విపరీతబుద్ధిః అన్నట్లున్నది. ఈ పంక్తులు పాఠకుల కందేలోపుననే ఆ వైపరీత్యపు దుష్ఫలితాన్ని ఆ మహాశయుడు అనుభవించి వుండవచ్చును. కాని, ఇది వ్రాసే సమయానికే పాక్ నియంత వేల్కొన్నాడు.

1930లో స్వరాజ్యం కోసం మనం సత్యాగ్రహ సమరం సాగించినపుడు పాడిన పాట ఒకటి జ్ఞప్తికి వస్తున్నది. నెల్లూరు పురమందిరంలో హరీంద్రనాథ చటోపాధ్యాయ మనకు దానిని వినిపించెను. పాట వ్రాసిందికూడా ఆయనే!

షురూ హువాహై జంగ్ హమారా
షురూ హువాహై జంగ్ హమారా
....
రక్త హమారా నహీంగ్రై రండా
బల్కి అగ్ని తరంగ్ హమారా
....
హమారే రక్తసే రంజిత్ క్రంగన్
అజిక్ లాయ్ రంజ్ హమారా!

మన యుద్ధం ఆరంభమైనది - మన రక్తం చల్లనిదికాదు, అగ్నితరంగము-మన రక్తంతో భూమి, రణరంగం తడిసింది, మన దుఃఖంకూడా సమాప్తమైంది.

జాతీయ రక్షణనిధికి ఉదారంగా విరాళాలివ్వండి.

మీ విరాళాలను ముఖ్యమంత్రికిగానీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికిగానీ, జిల్లాకలెక్టర్లకుగానీ పంపండి.

అనుమతిలేని వ్యక్తులకు సంస్థలకు విరాళాలు యివ్వకూడదు.

లోకవృత్తం

(3 వ పేజీకొరవ)

మండలస్థాయిలో, గ్రామస్థాయిలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదరణ పొందగలవారై వుండవలెను.

చిత్తశుద్ధిగల యువ కార్యకర్తలతో ఆ సంస్థ పునఃసృష్టిని పొందవలెను. అది పునర్జన్మను పొందవలెను.

అది చక్కబడి, బలపడితే, ప్రతిపక్షాలు కూడా బలపడి వర్ధిల్లగలవు. పాలించే పార్టీ శిథిలమైతేనే ప్రతిపక్షాలలో ఏదో ఒకటి ఆ ఖాళీజాగాను ఆక్రమిస్తుందనుకోవడం అవివేకం. బ్రిటన్, అమెరికా, స్కాండినేవియా, ఇతర పశ్చిమ యూరప్‌లోని ఏ ప్రజారాజ్యాన్నయినా గమనించండి. బలంగావున్నా, ఆపార్టీ పాలసీ నచ్చకపోతే, దానిస్థానే మరొకపార్టీ అధికారాన్ని స్వీకరిస్తుంది. దానివంతు వచ్చినపుడు అదీ మరొకదానికి, బలంతాతనకు లోగడ స్థానమిచ్చినదానికే, చోటిచ్చి దిగిపోతుంది. ప్రభుత్వాధికారాన్ని కోలికి దొరికిన కొబ్బరకాయగా ఆ సీమలలో ఎవరు పరిగణించరు. మంత్రిపదవికై ఎగబడరు. ప్రతిపక్ష నాయకుడికి లభించే ఆదరణ ప్రశంసనీయమైనది. పంత్రికంటె సమాజంలో ఇతర స్థానములుగలవారు అధికమైన ఆదరణకు పాత్రులు. ఒక నిర్మాతకు, రచయితకు, ప్రతిపక్ష నాయకునికి లభించే ఆదరణ ప్రశంసనీయమైనది.

నెల్లూరు జిల్లా గ్రామోద్యోగుల సభ

నెల్లూరు జిల్లా గ్రామోద్యోగ కార్యవర్గ సమావేశం 29 తేది మధ్యాహ్నము; రాష్ట్ర సంఘ కార్యవర్గ సమావేశం 30 తేది ఉదయం 9 గంటలకు నెల్లూరు భూమి తనఖా బ్యాంకిలోను; జిల్లా సంఘ వార్షిక మహాసభ మధ్యాహ్నం 3 గంటలకు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి మిద్దెమీద జరుగునని; రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణగారు అధ్యక్షత వహిస్తారని, గ్రామోద్యోగులెల్లరు పాల్గొనవలసిందిగా జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వల్లూరు దశరథరామయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

వ్రాయలేను నేస్తం!

కుమారి ఎ. లలిత

జీవితపు బంజరు సాగుచేసి
సుఖాల విత్తనాలు చల్లితే-
కష్టాల మొక్కలు మొలిచాయి.
కలల ఎరువు వేస్తే-
సమస్యల కలుపు మొక్కలు
కుప్పతెప్పలుగా పుట్టాయి.
ఇక సాగుచేసే ఓపిక లేదునేస్తం.
వ్యవసాయం చేయలేను,
జీవితంలో సుఖాన్ని పండించలేను
ఆలోచనల పెట్టుబడితో-
ఆనందపు వ్యాపారం మొదలుపెట్టి,
ఆడంబరపు నేస్తాల
అన్యాయానికి బలైపోయా.
పెట్టుబడిలేక వ్యాపారం మూతబడింది.
కలతపడిన మనసు
అలసిపోయిన తనవు
విశ్రాంతికోరిన తరిక్షణాల్లో
ఆత్మకథ వ్రాద్దామనిపించింది.
శరీరంలో గడ్డకట్టగా మిగిలిన
ఆఖరి రక్తపుచుక్కల సిరా,
ఆలోచనల కలంలో నింపి,
జీవితపు పుటలపై
భూతకాలాన్ని చిత్రించాలనుకొన్నా-
కాని వ్రాయలేను నేస్తం.
కాల్లో గ్రుచ్చుకున్న ముల్లు
తీసుకోకుండా,
మానిపోయే గాయాన్ని
మళ్లీ రేపినట్లుగా-
కలత నిద్రలో
మనసు చెరిచిన
పీడకలల్ని గుర్తు తెచ్చుకున్నట్లుగా-
భూతకాలాన్ని చూడలేను,
వర్తమానంలో కాలివైపు
చూపు నిల్పనూలేను.
చాల అలసిపోయాను.
ఇపుడేమీ చేయలేను,
ఆత్మకథ వ్రాయలేను!
వ్రాయలేను నేస్తం వ్రాయలేను!

పంచాంగం

గురోదయం

71 డిశంబరు 24 తేది తూర్పు దిశ గురోదయం. గురుమూఢమి పోవును.

శని వక్రము

72 ఫిబ్రవరి 24 తేది వరకు శని వృషభరాశియందు కృత్తిక నక్షత్రమున వక్రదోషము యున్నందున దేశమున సకలరిధముల అలజడులు వుండగలవు.

ముక్కోటి

71 డిశంబరు 28 తేది ముక్కోటి వైకుంఠ ఏకాదశి.

డిశంబరు తిథులు

25 శని	అష్టమి	సా	4-21	గం.వ.
26 ఆది	నవమి	మ	2-01	,,
27 సోమ	దశమి	మ	11-29	,,
28 మంగళ	ఏకాదశి	ఉ	9-00	,,
29 బుధ	ద్వాదశి	ఉ	6-42	,,
	త్రయోదశి	తె	4-03	,,
30 గురు	చతుర్దశి	రా	2-48	,,
31 శుక్ర	పూర్ణిమ	రా	1-31	,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

చిత్ర జగత్

కొలను బ్రహ్మానందరావు

■ సులోచనారాణి 'విజేత'ను తెరకెక్కిస్తున్నారు—అన్నపూర్ణవారు
■ కథ, నిర్మాణం, డబ్బింగు నిర్దుష్టంగావున్న 'మేరీమాత'
■ సెన్సార్ అనంగీకారానికి గురియైన 'సంస్కార్'కు జాతీయబహుమతి!

అన్నపూర్ణావారి చిత్రం..

ఈమధ్య అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు, వారి కార్యాలయంలో పత్రికా ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. 'అమాయకురాలు' చిత్రం తర్వాత వారు ఈ నెలాఖరున ప్రారంభించబోయే రెండోచిత్రం వివరాలను తెలియచేశారు.

యద్దనపూడి సులోచనరాణి నవల 'విజేత'ను ఆధారం చేసుకుని దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు, నిర్మాత మధుసూదనరావు ఒక సినిమా కథను తయారుచేశారు. నాగేశ్వరరావు, వాణిశ్రీ, వెన్నిరాడై నిర్మల, పద్మనాభం, రాజబాబు, రమాప్రభ తదితరులు నటించే యీ చిత్రం హైదరాబాద్‌లో ఈనెల 24 తేదీనుంచి నెలాఖరు వరకూ షూటింగ్ జరుగుతుంది. వచ్చే జూన్‌వరకూ షూటింగ్ షెడ్యూల్స్ వుంటాయి. సంగీత దర్శకుడు కె. వి. మహాదేవన్. రచయిత ఆత్రేయ.

మధుసూదనరావుగారు తెలుగు నవలలను తెరకెక్కించాలనే పట్టుదలగలవారు. కాపీచిత్రాలంటే ఏవగించుకునే ప్రేక్షకులా వున్నారు. తెలుగులో మంచి నవలలులేవా? అని అడిగేవారూ వున్నారు.

కొంతకాలంగా— ఏ తమిళ, కన్నడ చిత్రాలనో కాపీకొట్టడం మనకు ఆధారమై పోయింది. కాని యిటీవల కాలంలో కొంతమంది నిర్మాతలు ప్రేమనగర్, తాసిల్దారుగారి అమ్మాయి, తల్లితండ్రులు లాంటి నవలల్ని తెరకెక్కించి విజయవంతమైనారు. తెలుగులోనూ మంచినవలలు వస్తున్నాయి. వాటిని సినిమాకు అనుగుణంగా మార్చుకోటంలోనే నేర్పరితనం కావాలి. ఇలాంటి చిత్రాలు విజయవంతమైతే రచయితలకూ ఉత్సాహంగా వుంటుంది. నిర్మాతలకూ హుషారువస్తుంది. అంతేగాని ప్రేక్షకులు యిలాంటి చిత్రాల్ని వదిలేసి, ఏ జ్యోతిలక్ష్మి డాన్సులనో చూచేందుకు క్రైంచిత్రాలవైపుకు మొగ్గితే, మన సంస్కృతి దెబ్బతింటుంది; మన అభిరుచులూ నీచస్థితికి దిగజారుతాయి. తాత్కాలిక ఉద్రేకాన్ని, ఉద్వేగాన్ని రెచ్చగొట్టే చిత్రాలను మనం ఆదరించనినాడే మన అంతస్థూ పెరుగుతుంది.

మేరీమాత

తమిళనాడులోని నాగపట్టణం దగ్గర వేలాంకన్ని అనే గ్రామం వుంది. అక్కడ మేరీమాత ఆలయంకూడావుంది. ఆ దేవతను 'అణ్ణై వేలాంకన్ని' అంటారు. క్రైస్తవ దేవాలయమే అయినా, అనేకమంది హిందువులు ఆ ఆలయానికి వెళ్ళి ముడుపులు చెల్లించుకుంటారు. ఆ మాతలో అంత మాహాత్మ్యం వుందని ప్రతీతి.

ఈ వేలాంకన్నిమాత మాహాత్మ్యాన్ని నృత్యదర్శకుడు తంగప్పన్ తమిళంలో 'అణ్ణై వేలాంకన్ని' పేరున రంగుల్లో ఒక చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వంకూడా వహించారు. ఈ కథకు సంబంధించిన సామగ్రిని, అక్కడి మఠాధిపతులు అందించారు. వారి సహకారం చాలావరకు లభించింది చిత్రానికి!

ఈ చిత్రంలో ప్రముఖ తారలు జయలలిత, కె. ఆర్. విజయ, పద్మిని, రమాప్రభ, మనోరమ, జెమినిగణేశన్, నాగేష్

—కారవ 10 వ పేజీలో

నెల్లూరుఘనత

ఈయేడు జాతీయ బహుమతులు పొందిన వారిలో యిద్దరు నెల్లూరీయులు. కన్నడ చిత్రం 'సంస్కార' నిర్మాత, దర్శకుడు శ్రీ తిక్కవరపు పట్టాభిరామరెడ్డి ('ఫిడేలు రాగాల డజన్' వగైరా) పుట్టినదీ, పెరిగిందీ నెల్లూర్లో. శ్రీ తిక్కవరపు రామిరెడ్డి గారి కుమారుడు.

సర్టిఫికేట్ పొందిన తెలుగు చిత్రం 'దేశమంటే మనుషులోయ్' నిర్మాత శ్రీ కె. యం. కె. నాయుడు, జి.కె. నాయుడుగార్లది కావలి.

సినిమా రంగంలో నిర్మాతలుగా నెల్లూరీయులు ఎక్కువమంది నిలబడలేక పోయినా, కీర్తిప్రతిష్ఠలను మాత్రం బాగా ఆర్జించుకొన్నారు!

హిందీ చిత్రరంగం

భారత్, ఊర్వశి

సంజీవ్‌కుమార్ అఖిల భారత స్థాయిలో ఉత్తమనటుడుగా 1970 'భారత్' అవార్డు పొందారు. ఒక యువనటుడికి యింతటి గౌరవం లభించడం యిదేప్రథమం. సాధారణంగా ఈ అవార్డు అనుభవజ్ఞులైన వృద్ధనటులకే లభిస్తూండేది. 'ఊర్వశి' గా రెహానాసుల్తాన్ యెన్నికైంది. ఈ ఇద్దరూ 'దస్తక్' చిత్రంలో ప్రదర్శించిన నటనకు యీ అవార్డులు పొందారు. ఒక్కచిత్రంలో నటించిన యిద్దరికీ ఉత్తమ బహుమతులు రావడం విశేషం. సంజీవ్‌కుమార్‌కు యిప్పుడు మంచి మార్కెటువుంది. రాజేష్ ఖన్నా తర్వాత అతనికే డిమాండు.

హిందీచిత్రాల్లో శారద, విజయలలిత

తెలుగుతారలు శారద, విజయలలిత యిప్పుడిప్పుడే హిందీరంగంలో స్థిరపడగలుగుతున్నారు. గతసంవత్సరం ఊర్వశి శారద, యీ సంవత్సరం భారత్ సంజీవ్ కుమార్‌తో 'అగ్నిరేఖ' లో నటిస్తూంది. తన శక్తిసామర్థ్యాలను సమగ్రంగా ప్రదర్శించే అవకాశమున్నపాత్ర ధరిస్తూంది. ఆ చిత్రం విజయవంతమైతే శారద హిందీ చిత్రరంగ భవిష్యత్తు పుష్కలంగా వుంటుందనుకోవచ్చు.

ఫీన్స్, పిస్టల్స్‌తో తెలుగు క్రైమ్‌చిత్రాలలో ప్రసిద్ధమైన సెక్సుతార విజయలలిత 'రాణీ గర్' లో ప్రధానభూమిక నిర్వహిస్తూంది. ఇప్పుడు ఆమె మరికొన్ని హిందీచిత్రాల్లో నటిస్తూ పేరుకు వస్తూంది. 'రాణీ నగర్' రాకేష్‌కుమార్ ప్రక్కన నటిస్తూంది.

ఐదుకథల చిత్రం!

భువన్‌షోమె ఇంటర్వ్యూ లాంటి అత్యుత్తమ చిత్రాలుతీసి, అవార్డులు ఖ్యాతి ఆర్జించిన బెంగాలీ దర్శకుడు మృణాల్‌సేన్ 'కలకత్తా-71' అనే ప్రయోగాత్మక చిత్రం నిర్మిస్తున్నారు. ఐదుగురు రచయితలు రాసిన ఐదుకథలు యీ చిత్రానికి ఆధారము. ఒక్కొక్కరచయిత రాసినకథనే సరిగా చెప్పలేక తంటాలుపడుతుంటారు మన దర్శకులు. మరి మృణాల్‌సేన్ ఐదుకథలను ఒక్కచిత్రంలో యిమిడ్చగిందురో! కలకత్తా నిజజీవితాన్ని అతిసహజంగా యీ చిత్రం ప్రతిబింబిస్తుందట. రైళ్ళలో బియ్యం దొంగ రవాణాచేసే బీదపిల్లల పేదలకష్టాలు, వాళ్ళ జీవితాల్లో నిత్యం గురయ్యే సమస్యలు యథాతథంగా తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రానికి సంగీత దర్శకుడు ఆనందశంకర్—ప్రఖ్యాత నాట్యకారుడు ఉదయశంకర్ కుమారుడు.

మంచి కన్నడచిత్రం: ముక్తి

కన్నడచిత్రాల్లో జీవం తొణికిసలాడుతుంటుంది. కేవలం వ్యాపారదృష్టితోనేగాక కళాత్మకంగా చిత్రాలను రూపొందించా

—కారవ 10వ పేజీలో

ఉద్యోగులు కావాలి

★ ★ ★ ★

ఒక ప్రయివేటు కంపెనీలో పని చేయుటకు ఈక్రింది ఉద్యోగులు కావాలి దరఖాస్తులు క్రింది అడ్రసుకు పంపుకొనవలెను.

1) L. C. E. లు (ప్యాసయినా కాకపోయినా సరే) లెవలింగ్ ఇన్‌స్ట్రుమెంటు సరిగా వాడగలిగినవారు — 4 గురు

2) S. S. L. C. గాని 10th class గాని చదువుకొని కష్టపడి పనిచేయగలిగినవారు— 15 మంది

3) లారీడ్రయివర్లు హెవీ లైసెన్సు వున్నవారు— 3గ్గురు

4) జీప్‌డ్రయివర్లు— 1 రు

5) వంటమనిషి— 1 రు

6) కాంక్రీటు మిక్సర్ డ్రయివర్లు— 7 మంది

జీతం సమర్థతనుబట్టి వుంటుంది.

Apply to:
Advt Box No. 185
ZAMIN RYOT
Nellore.

కందుకూరు సబార్డినేటు జడ్జివారి కోర్టులో

A. S. No 13 of 1971

వులి అంకయ్య —అపీలెంటు.

కూచిపూడి వెంకటేసు వగైరా —రెస్పాండెంట్సు.

పాతూరు అంకమ్మకు:

ఈ నెంబరున అపీలెంటు నీపైన అపీలు దాఖలుచేసినందుకు నోటీసు నిమిత్తము 4-1-72 తేదికి వాయిదావేసియున్నారు. వాయిదారోజు పగలు 10 గం॥ పైకోర్టుకు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల ఎక్సుపార్టీ చేయబడును.

—ఆలపాటి రాధాకృష్ణమూర్తి.
అడ్వకేటు.

ప్రశ్నోత్తరావళి

ప్రశ్నోత్తరావళి: పాఠకుల ప్రశ్నలను ఈక్రింది అడ్రసుకు పంపాలె.
కొలను బ్రహ్మానందరావు, 7 నాగేశ్వరరావు రోడ్డు,
టి. నగర్, మద్రాస్-17.

ఒ. చెంచయ్య — నెల్లూరు

ప్ర: ప్రజలునచ్చని, కలెక్షన్లులేని చిత్రాలను ప్రభుత్వం ఉత్తమ చిత్రాలుగా యెన్నిక చేస్తుందెందువల్ల?

జ: ప్రజలు నచ్చినవన్నీ ఉత్తమ చిత్రాలు కావు; ఉత్తమ చిత్రాలన్నిటినీ ప్రజలు నచ్చరు.

ఎ.జె.ఆర్. నాయుడు — కొత్తలు

ప్ర: విజయలలిత, జ్యోతిలక్ష్మి కలిసి నటించడానికి యిటీవల ఒప్పుకోవడం లేదటనే?

జ: నిజమే; క్రైంచిత్రాల పుణ్యమా అని యిద్దరూ హీరోయిన్లయి కూచున్నారు మరి!

మెహబూబ్ బాషా — సర్వాయపాళెం

ప్ర: పద్మనాభం 'మిడతంభొట్లు' మొదటి రోజు వసూళ్లు భిక్షగాళ్ళకిచ్చి, పదవ రోజు నెత్తిన చేతులుపెట్టుకొన్నాడట; నిజమేనా?

జ: కొద్ది డబ్బుపోగొట్టుకుని, పెద్ద పేరు [illegible]!

పి. గాంధి — ఒంగోలు

ప్ర: [illegible]

[illegible] కాదా?

జ: దేనికి; ఆయనకు తగినపాత్రలే ధరిస్తే మంచిది.

బి. రామారావు — జోగిపేట

ప్ర: ఛాయాగ్రాహకుడు, స్టిల్ ఛాయాగ్రాహకుడు భేదమేమిటి?

జ: కదలేబొమ్మ, కదలనిబొమ్మ తీసేవాళ్లు.

టి. మాలకొండయ్య — నెల్లూరు

ప్ర: తమిళచిత్రం 'తిరుడాదె'ను రామారావుతో తెలుగులో తీస్తున్నారా?

జ: ఎప్పుడోతీశారు— 'మారినమనిషి'.

దశరథరామరెడ్డి — బుడంగుంట

ప్ర: రవీంద్ర ఆర్టు పిక్చర్స్ 'దత్తపుత్రుడు'లో నాగేశ్వరరావుతో నటిస్తూంది కృష్ణా, రామకృష్ణా?

జ: మొదట కృష్ణ, యిప్పుడతన్ని తీసేసి రామకృష్ణను బుక్‌చేశారు.

జి.రామానాయుడు — జగదేవిపేట

ప్ర: వాణిశ్రీ, శోభన్‌బాబు పెళ్ళిచేసుకోబోతున్నారా?

జ: ఏ సినిమాలో? నిజజీవితంలో శోభన్‌బాబు అంత తెలివితక్కువపనిచేయడు.

పి. సుధాకరరావు — పెంటులార్పు

ప్ర: 'ప్రేమనగర్'లో నాగేశ్వరరావు వాణిశ్రీని విస్కీ సీసాతో కొట్టగా అంత రక్తం కారినా, ఆమె దేహమీద ఒక్క బొట్టుకూడా పడలేదే; ఆశ్చర్యంగాలేదు?

జ: మన సినిమాల్లో అలాంటి ఆశ్చర్యాలు బోలెడు.

చెంచుపట్టాభిరెడ్డి — ముత్తుకూరు

ప్ర: ఆత్రేయ మాటలు పాటలు వ్రాస్తే పాటకు యింత డబ్బిస్తారా; లేక మొత్తం మీద యిస్తారా?

జ: మొత్తం పాటలన్నీ ఆయనే వ్రాస్తే పాటలకు మాటలకు కలిపి యిస్తారు; మాటలు, కొన్ని పాటలు వ్రాస్తే విడివిడిగా యిస్తారు.

ఖాజారసూల్ — పాతదేవరాయపల్లె

ప్ర: ఫిలిమ్ యిన్స్టిట్యూట్ అంటే ఏమిటి? అందువల్ల లాభమేమి?

జ: ఒకస్కూలులాంటిది. సినిమాకు సంబంధించిన అన్ని శాఖల్లోనూ తర్ఫీదు యిస్తారు.

బి వి. సత్యనారాయణ — నెల్లూరు

ప్ర: కాంతారావు ఇటీవల సినిమాల్లో కనికనిపించడంలేదే?

జ: 'అందగాడొస్తున్నాడు' విడుదలైందిగా; సొంతంగా క్రైమ్ చిత్రం తీస్తున్నాడు.

బుల్లెట్ — నెల్లూరు

ప్ర: 'తాసిల్దారుగారమ్మాయి'లో రాత్రివేళ శోభన్‌బాబుకు పోస్టుమాన్ జాబు తెచ్చిస్తాడు; అంత రాత్రివేళ మామూలు జాబుల బట్వాడా వుంటుందా?

జ: అది పగలని సరిపెట్టుకోండి!

గురుప్రసాదరావు — జంపలవారిపాళెం

ప్ర: మీరు ఇదివరకు నాగేశ్వరరావు అభిమానులుగా వుండి, హఠాత్తుగా రామారావు అభిమానులై పోయారేం? నాగేశ్వరరావునుండి అమ్యామ్యాలందలేదా?

జ: ఆ ప్రశ్న నాగేశ్వరరావునే అడగండి.

ఏ. వెంకయ్య — ఉదయగిరి

ప్ర: 'కృష్ణదేవరాయలు' చిత్రంలో ఉదయగిరి కోట ఎందుకు తీయలేదు. అది కొంతకాలం కృష్ణదేవరాయలు ముఖ్య కేంద్రం. అక్కడి నవాబును తరిమి, పెద్దకోట కట్టించాడు.

జ: అది కన్నడ చిత్రం గనుక కర్ణాటక సామ్రాజ్యాన్నే ముఖ్యంగా తీసికొన్నారు.

దయాకరరెడ్డి — బుచ్చి

ప్ర: కాంతారావు వీడో స్పై చిత్రం తీస్తున్నాడటగా; పేరు?

జ: పేరు యింకా పెట్టలేదు.

కె. వెంకటేశ్వర్లు — నెల్లూరు

ప్ర: 'పవిత్రహృదయాలు' ఎన్. టి. రామారావుసమర్పణ అన్నారు. అంటే అది ఆయన స్వంత చిత్రమా? లేక భాగస్తుడా?

జ: కాదు. ఆయన ఆశీర్వదించిన చిత్రమని అర్థం. దాంతో ఆయన అభిమానులు విరగబడి చూస్తారని నిర్మాతల భ్రమ.

అబ్దుల్ రషీద్ — అల్లూరి

ప్ర: మీకు మద్రాసులో సన్మానం జరిగినప్పుడు నాగేశ్వరరావు మిమ్మల్ని సన్మానించడం, విందులు వినోదాలు జరగడం 'జమీన్‌రైతు'లో బాగా పొగుడుతూ వ్రాసుకొన్నారు మీరు నాగేశ్వరరావు అభిమాని?

జ: మొదటినుంచీ 'జమీన్‌రైతు' మీరు చదువుతుంటే అలాఅనరు. కాని కొందరు నాగేశ్వరరావు అభిమానులు 'మీ సన్మానానికి నాగేశ్వరరావు అధ్యక్షత వహించడం తప్పు అయింది, అప్పట్నుంచీ మీరాయన్ను విమర్శిస్తున్నారు'

—కారవ 10 వ పేజీలో

ఆల్విటాల్
రక్తవృద్ధికరములకు బలమునకు టానిక్
ప్రైటోన్
[illegible]
డైబిటాల్
మధుమేహము [illegible]
రోజులాక్సిన
[illegible]

పసిరికలు-
-కామెర్లు
భయపడపనిలేదు
డాక్టర్ సి. రామయ్యంగార్
రంగవాయకుల పేట – నెల్లూరు.

టెండరు నోటీసు

కోవూరు పంచాయతీ సమితిలోని ఈ దిగువ పేర్కొనబడిన అయుర్వేదిక డిస్పెన్సరీలకు అల్లోపతిక్ మెడిసిన్సు సరఫరా చేయుటకు సీలుచేసినటెండర్లు 27-12-71 తేది సాయంకాలము 4 గంటలవరకు కోవూరు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచే స్వీకరించబడును.

1. వివరములు: L. F. ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ, ముదివర్తి, మందుల విలువ: రూ. 500 లు.

2. L F. ఆయుర్వేద్ డిస్పెన్సరీ వరిణి, దండిగుంట, మందుల విలువ: రూ. 500 లు.

3 L.F ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ, రాపనపాళెం, మందుల విలువ: రూ 500.

పెండరుఫారము మరియు సవ్యంచేయు వలసినమందుల వివరములు పోస్టున్వారాగాని లేక స్వయముగా కోవూరు పంచాయతి సమితి కార్యాలయమునందు బ్లాక్ డెవలప్‌మెంటుఆఫీసరువారి వద్దనుండి ఆఫీసు పని చేయుకాలములో పొందవచ్చును. పెండర్లు 28-12-71 తేది సాయంకాలం 4-30 గం. పెండరుదార్లు హాజరైనవారి సమక్షమున బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరువారిచేగాని లేక వారి అనుమతిపొందినవారిచేని సమితి కార్యాలయములో తెరువబడును.

పెండరు ఫారములు వికారణము తెలుపకయే నిరాకరించుటకు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరువాకి సర్వాధికారములు వున్నవి.

వి. వెంకటశేషయ్య
బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసర,
కోవూరు - నెల్లూరు జిల్లా

కర్నూలు సబ్‌జడ్జి కోర్టులో

O.S. 31 of 70 E. P. 32 of 71

పి. ఓబిరెడ్డి —వాది.
వి. విశ్వనాధశాస్త్రి వగైరా-ప్రతివాదుల.

ఈ నెంబరుగల ప్రతివాదుల తాలూకు స్థిరాస్తిని 13 1-72 తేది హైకోర్టువారి యెమట యాలంచేయుదురు. యెవరైన సవాలుదార్లు వున్నయెడల హాజరయి సవాలు చేయవచ్చును. అనేసంగతి తెలుపడమయినది. షెడ్యూలు వాది అడ్వకేటు గారి ఆఫీసులోగాని కోర్టులోగాని చూచుకోవచ్చును.

—యస్. నాగేంద్రనాధరెడ్డి.
వాది అడ్వకేటు.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

O. S. No. 270 of 71

నున్నా వెంకటరత్నం —వాది.
(1) ఇటూరి రామయ్య (2) ఈ పుల్లయ్య (3) ఈ. సుబ్బయ్య సాకిన కొండపాటూరు —ప్రతివాదు.

ఈ నెంబరులో ప్రతివాదులపై వాది దావానోటునుబట్టి దావాచేయగా 1-వ ప్రతివాదికి ఎన్నిసార్లు నోటీసు చేసిననూ తారీకానండున పేపరు పబ్లికేషన్‌ద్వారా నోటీసు చేయించమని కోర్టువారు 24-1-72 తేదికి వాయిదావేసినారు. గనుక ఆరోజున 1-వ ప్రతివాది స్వయంగాగాని ప్లీడరు ద్వారాగాని హైకోర్టుగా హోరై అప్లికేషను తెలుగులోయెడల పరోక్షమందు తీర్మానించబడునని తెలుగునేది.

—గుళ్లపల్లి గోపాలకృష్ణమూర్తి,
వాది తరపు అడ్వకేట్.

పత్తి

(4 వ పేజికొరవ)

చేయవలెను. ప్రత్తి కత్తనములు నాటిన తర్వాత 4, 5 రోజులలో మొలకవచ్చును. మొలకెత్తిన నాటినుండి ప్రత్తిపంటవరకు సస్యసంరక్షణమందులను జాగ్రత్తగా వాడవలసి వున్నది.

సస్య సంరక్షణ

మొలకెత్తిన తర్వాతనుండి మిడతల బారినుండి కాపాడుటకుగాను ఫిప్రోనిల్ 5% SC 2 నుండి 3 మిల్లీలీటర్లు లేదా ఎసిఫేట్ 75% SP 1 గ్రాము లేదా ఎసిఫేట్ 50% + మెటాసిడోథయాన్ 40% SP 1 గ్రాము లేదా ఎసిఫేట్ 50% + ఇమిడాక్లోప్రిడ్ 1.8% SP 1 గ్రాము లేదా ఎసిఫేట్ 50% + ఫిప్రోనిల్ 5% SC 1 మిల్లీలీటరు లేదా ఎసిఫేట్ 50% + లాంబ్డాసైహలోత్రిన్ 5% EC 1 మిల్లీలీటరు లేదా ఎసిఫేట్ 50% + ఎసిటామిప్రిడ్ 25% SP 1 గ్రాము లేదా ఎసిఫేట్ 50% + ఎసిటామిప్రిడ్ 25% WG

దేశరక్షణనిధి

(5 వ పేజీకొరవ)

నైనా ఎదుర్కొనుటకు సంసిద్ధంగా వుండక తప్పదు. కాబట్టే రక్షణనిధికి వ్యక్తులు విరాళాలివ్వడం కొనసాగక తప్పదు. ఈ వారం విరాళాల వివరం:

కలెక్టరుకు చేరినవి

20 తేది వరకు కలెక్టరుగారికి చేరిన విరాళాలివి: కలిచేడు హైస్కూలు 116, పొదలకూరు హైస్కూలు 116, ముప్పవరదయ్య (ఫిజికల్ డైరక్టరు-బుచ్చి) 5 రూ

కోవూరు సమితి

కోవూరు సమితి సిబ్బంది, టీచర్లు ఒకరోజు జీతము; సమితి ప్రెసిడెంటు శ్రీ వెంకటరామారెడ్డి ఒకనెల గౌరవ వృత్తి రక్షణ నిధికి ఇవ్వాలనుకున్నారు. ఇది కాక స్కూళ్లలో వ్యక్తి విద్యార్థినుండి పది పైసల వంతున సేకరించ దలచుకున్నారు. ఇవన్నీకలసి మొత్తం రూ 3500 అవుతుందట. సమితి ఆఫీసులో ఒకటి, వ్యవసాయ శాఖ డెమాన్‌స్ట్రేటరు ఆఫీసులో ఒకటి హుండీలు పెట్టబడ్డాయి.

సమితి ప్రెసిడెంటు, వి. డి. ఓ. తో సహా సమితి సిబ్బంది పదిమంది రక్తదానానికి ప్రాతమూలకమైన సమ్మతిని తెలిపారట. జనవరి 2 తేది రక్షణనిధి కోసం కోవూరు సుందరమహల్‌లో ఒక చిత్రప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తున్నారట. ఇవన్నీ క్రియారూపం పొందగలవనే ఆశిస్తాం.

వెంకటాచలం

వెంకటాచలం టీచర్స్ యూనియన్ సభ్యులు ఒకరోజు మూలవేతనాన్ని (అలవెన్సులతో కలిపశేవీమో!) రక్షణనిధికిచ్చారు.

కాకొల్లువారిపల్లి

ఉదయగిరి తాలూకా కాకొల్లువారిపల్లి హైస్కూలు ఉపాధ్యాయులు రూ 80, విద్యార్థులు రూ 60- మొత్తం రూ 140 లు రక్షణనిధికి పంపారట.

గూడూరు కాలేజి

గూడూరు కాలేజి విద్యార్థులు 18 తేది టవున్‌లో వుత్సవంజరిపి; వ్యాపలనుండి రూ 882-62 లు వసూలుచేశారు. విద్యార్థుల నుండి రూ 267-73 సేకరించారు. తాము కాలేజికి చెల్లించిన క్యాలెండరు ఫీజు 1126 రూపాయలను రక్షణనిధికి సమర్పించ దలచారు. ఎట్టయితేనేమి గూడూరు కాలేజి విద్యార్థులు మొత్తం రూ 2276-35 లు సమర్పిస్తున్నారు. ఈ సందర్భంలో విద్యార్థులను, ప్రిన్సిపాల్ శ్రీ వి. సుబ్రహ్మణ్యాన్ని అభినందిస్తున్నాము.

అరోజువిజయోత్సవసభకు ప్రిన్సిపాల్ శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. కాసనమండలి సభ్యుడు శ్రీ వై. సి రంగారెడ్డి, అడ్వొకేటు శ్రీ ఎం. లీలామోహన్ వుపన్యసించారు.

కావలి కెమిస్టులు

శ్రీ పెండెం వెంకటేశ్వర్లు అధ్యక్షుడుగా శ్రీ నాగసూరు రామవేశ్వరరావు కార్యదర్శిగా కలిగిన కావలిటవున్ కెమిస్టులు-డ్రగ్గిస్టుల అసోసియేషన్‌వారు రూ 316లు సేకరించి, రక్షణనిధికి స్టేట్ బ్యాంకిలో కట్టారు. ఇది మొదటివాయి ఏమో!

వెంకటగిరి సభ

వెంకటగిరి కళాశాల విద్యార్థులు 17 తేది బాంగ్లాదేశ్ అవతరణోత్సవం జరిపారు; నిధి సమర్పణలేదు!

ఆచార్జి ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎస్. కృష్ణారావు వర్యవేక్షణలో జరిగిన ఈ సభకు శ్రీ ఎ. బాలచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ముస్లిం విద్యార్థులతోసహా, విద్యార్థిని విద్యార్థులెంతోమంది వుపన్యసించారు; వ్యక్తిగతంగా ఇందిరమ్మకు అభినందనలు, బాంగ్లాదేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులు ఎ. దేవసేన అశువుగావ్రాసి పదివినగేయం, వి. ఎస్. హైమవతి వుపన్యాసం వుత్తేజకరంగా వుండినాయి.

కలిచేడు సభ

బాంగ్లా విజయోత్సవసభ కళ్యాణరామ వీధిలు శ్రీ సీతారామశాస్త్రి అధ్యక్షతన జరిగింది. ఎ. రామారావు వుపన్యసించారు. కూలీలు, వుద్యోగులు ఒకరోజు వేతనాన్ని దేశరక్షణనిధికి సమర్పించుటకు నిర్ణయించుకున్నారు.

ఉలవపాడు పిల్లలు

సమితి ఎలిమెంటరీస్కూలు వుపాధ్యాయులు, పిల్లలు రూ 56-75 లు ముఖ్యమంత్రికి పంపారట.

ఆత్మకూరు జూనియర్ కాలేజి

విద్యార్థులు 14 తేది టవున్‌లో వుత్సవం జరిపి, రక్షణనిధికి రూ 260 లు సేకరించారు. కాలేజి లెక్చరర్లనుండి, విద్యార్థులనుండికూడా వసూలుచేసి, ఒక పెద్ద మొత్తంగా వంపుటకు ప్రయత్నిస్తున్నారు.

నర్రవాడ సభ

17 తేది హైస్కూలు హెడ్మాస్టరు అధ్యతన సభ జరిగింది. సర్పంచ్ శ్రీ మాదాల తిమ్మయ్య, డాక్టరు శ్రీనివాసరావుగారలు భారత జవాన్ల ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ, బాంగ్లావిముక్తికి అనందిస్తూమాట్లాడారు. ఇందిరాగాంధీ బొమ్మతో పెద్ద వుత్సవం జరిగింది.

బంగారు వుంగరం

వెంకటగిరి డిప్టీ తాసిల్దారు శ్రీ రామావరుల శేషయ్య దేశరక్షణకు తన బంగారు వుంగరాన్ని ముఖ్యమంత్రికి పోస్టులో పంపారు. శేషయ్య మాతృదేశభక్తి శ్లాఘనీయం.

అల్లూరుసభ: విరాళాలు

బుచ్చి సమితివాళ్లు అల్లూరుకు వలసపోయి 19 తేది దేశరక్షణసభ జరిపారు. సమితిరాజు శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. వి. డి. ఓ. శ్రీ శ్రీనివాసరావు, వి. ఎ. పి. ఆర్. ఓ. శ్రీ ఎం. రామమూర్తి, విస్తరణాధికారు- శ్రీ శౌరి, శ్రీ దశరథరామారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీ శామ్యూల్, శ్రీ రాధాకృష్ణయ్య, శ్రీ పల్లి కార్డునరాజు, శ్రీ లక్ష్మినరసు ప్రభృతులు వుపన్యసించారు. సమితి ఉద్యోగులు, ఉపాధ్యాయులు దేశరక్షణనిధికి ఒక్కరోజు జీతం ప్రకటించారు. ఇదికాక ఉద్యోగులు మరో రూ 616 లు ఇచ్చుటకు ముందుకు వచ్చారు.

జయ్ బంగ్లా, జయ్ ఇందిర నినాదాలు మిన్నుముట్టాయి.

తూర్పుగోగులపల్లి సర్పంచ్

తూర్పుగోగులపల్లి సర్పంచ్ శ్రీ కిట్టి రామయ్య రక్షణనిధికి అల్లూరు సభలో రూ 116 లు విరాళం ప్రకటించారు. రామయ్యకు అభినందనలు. జిల్లాలో ఇతర సర్పంచ్‌లు ఎవ్వరూ ముందుకు వచ్చినట్లు మాకు వార్త రాలేదు.

వి. ఆర్. కాలేజి విద్యార్థులు

వి. ఆర్. కాలేజి విద్యార్థులు 18 తేది విజయోత్సవాన్ని బ్రహ్మాండంగా జరిపారు. పెద్ద వుత్సవం తర్వాత యూత్ ఫెస్టివల్ బొమ్మను తగులబెట్టారు. సాయంత్రం కాలేజి ఆవరణంలో సభ నిర్వహించారు. మునిసిపల్ ఛైర్మన్ శ్రీ అనం వెంకటరెడ్డి అధ్యక్షులుచేశారు. విద్యార్థి యూనియన్ ప్రెసిడెంటు సి. వెంచలారెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. అనం సంజీవరెడ్డి, ఎల్. వి. కృష్ణారెడ్డిగారలు వుపన్యసించారు. రక్షణనిధికి విద్యార్థులు దండిన రూ 1271-91 లను, అనం రామనారాయణరెడ్డి బి. వ. కార్యదర్శికి అందచేశాడు.

గంగవరంలో యూత్ ఫెస్టివల్ తగులబెట్టారు!

కోవూరుతాలూకా గంగవరంలో యువకులు పెద్ద వుత్సవం జరిపారు. పాక్ నియంత యూత్ ఫెస్టివల్ బొమ్మను తగులబెట్టి కసి తీర్చుకున్నారు. రక్షణనిధికి విరాళాలుకూడా వసూలు చేస్తారట.

చారలకొండ సభ

యుద్ధ విజయానికి గ్రామస్తులలుపొందిన అనందోత్సాహాలు వర్ణించలేం. హైస్కూలు వుపాధ్యాయసంఘంవారు పెద్దవూరేగింపు, గొప్ప సభ జరిపారు. హెడ్మాస్టరుగారు వుపన్యసించారు. సభకు హాజరైన వారందరికి స్వీట్లు పంచబడినవట. రక్షణనిధికి దిల్లగవ్వ ఇచ్చినట్లులేదు!

నెల్లూరు కూరగాయల వ్యాపారుల సంఘం

నెల్లూరు టవున్ వెజిటబుల్ సెల్లర్స్ అసోసియేషన్‌వారు రక్షణనిధికి 216 రూపాయలు పంపుతూ, విజయాన్ని సాధించినందుకు ప్రధానిని అభినందిస్తూ జాబువ్రాశారు. ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. గఫూర్‌సాహెబు, కార్యదర్శి శ్రీ ఎం. వి. సుబ్బయ్య.

బంగారు వ్యాపారులు 7 వేలు

నెల్లూరు పెండు-బంగారు వ్యాపారస్థుల సంఘం వారు రక్షణనిధికి రూ 7016 లు ఇచ్చారు. ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ శేట్ వన్నాలాల్, కార్యదర్శి శ్రీ గుండాల వెంకట సుబ్బారెడ్డి. ఇప్పటికి మాకు తెలిసి జిల్లాలో పెద్ద మొత్తం ఇదిదే.

భూమి తనఖా బ్యాంకు

శ్రీ నాగిరెడ్డి హరిశ్చంద్రారెడ్డి అధ్వర్యంలో నెల్లూరు భూమి తనఖా బ్యాంకు రూ 1616 లు ఇచ్చింది.

బ్యాంకి ఉద్యోగులు రెండు రోజుల జీతాన్ని (జీతంలోనేనా!). అత్యయిక పరిస్థితి పోయేవరకు డైరెక్టర్లు తమ బత్తాను రక్షణనిధికి సమర్పించివేస్తున్నట్లు ప్రకటించారు.

సెంట్రల్ బ్యాంకు ఉద్యోగులు

నెల్లూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఉద్యోగులు రక్షణ నిధికి రూ 1116 లు సమర్పించారు. బ్యాంకి పీసీ ఇచ్చేదిలేదా?

మార్కెటింగ్ సొసైటి

నెల్లూరు జిల్లా మార్కెటింగ్ సొసైటి ఉద్యోగులు తమ ఒక్కరోజు వేతనం (రూ 200 లు) సమర్పించారు.

నెల్లూరు హాస్టలు

శ్రీ వినుగ వజ్జల రామకృష్ణారెడ్డిగారి హాస్టల్ విద్యార్థులు టవున్‌లో వసూలు చేసింది, తాము ఒకపూట భోజనం మానుకొని మిగిల్చింది-మొత్తం రూ 1221-18 లు రక్షణ నిధికి వ్యధాని ఇందిరమ్మకు పంపారు. ఈ సందర్భంలో జరిగిన సభలో వి. ఎస్సీ. విద్యార్థి వి. వెంకట సుబ్బయ్య వుపన్యసించాడు.

ఈ హాస్టలు విద్యార్థుల కృషి అదర్శప్రాయం.

పామూరు విజయోత్సవము

పాతకాంగ్రెస్ వాది శ్రీ సోమయాజులు ప్రభృతులు రక్షణ నిధికి రూ 170 లు వసూలు చేశారు. 21 తేది పెద్ద సభకూడా జరిగింది. సోమయాజులు, అబ్దుల్ సత్తార్ వగైరాలు వుపన్యసించారు.

నాయుడుపేట కాలేజి

జూనియర్ కాలేజి విద్యార్థులు 9 తేది సభ జరిపి, రక్షణ నిధికి రూ 230-40 లు సమర్పించినట్లు ప్రిన్సిపాల్ శ్రీమతి కె. జయలక్ష్మి తెల్పుతున్నారు.

ఒంగోలు వార్తలు

(5 వపేజీకొరవ)

సేదతీరారు.

15 తేది బ్యాంకు అధ్యక్షుడు పట్టాభి రామస్వామిచౌదరి తేనీటివిందు; తర్వాత సింగరాయకొండలో యుద్ధనిధికి లారీయజమానుల సంఘం రూ 1116 లు, కందుకూరు డివిజన్ మోటారు వర్కర్ల సంఘం రూ 1116 లు మంత్రి గోపాలనాయుడు చేతికిచ్చారు.

అంటమంత్రుల కార్యక్రమాలు యింతటితో సమాప్తం. 17 తేది నుండి మంత్రి చెంచురామానాయుడుగారుమాత్రం ఋణం తీరికలేకుండా సభలో, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. చెన్నుపాడులో 2½ కి. మీ. రోడ్డుకు ప్రారంభోత్సవంచేసి, బహిరంగ సభలో 118 యికరాలకు పట్టాలు, రైతులకు రూ 7250 లు జీవనవృత్తి రుణాలు పంపకం చేశారు. సర్పంచ్ ఆర్. మాలకొండయ్య రక్షణనిధికి రూ 106 లు విరాళమిచ్చారు.

18 తేది కందుకూరులో గ్రామ స్వరాజ్య సంఘం వారు మంత్రిగారికి ఉపహారం విందు చేశారు. తిక్కిరెడ్డిపాడి కృష్ణయ్య వినతి పత్రం యిచ్చాడు. నాయుడుగారు కందుకూరు వాడి సంఘానికి ఆర్థిక సహాయం చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు.

తర్వాత చుండిలోసభ. అక్కడా ఒక రోడ్డుకు ప్రారంభోత్సవం. పాలినేటివారి పాళెం సభకు కలెక్టరు శ్రీ కె చంద్రయ్య అధ్యక్షత వహించారు. సర్పంచ్ సిహెచ్. కోటయ్య స్వాగతం చెపుతూ గ్రామ చెరువు గట్టెల వాగునీటిని యిప్పించాలని, ఉప్పలపాడు చెరువు మరమత్తు చేయించాలని-కోరికల పట్టీ చదివాడు. నవాబుపాళెం, సామేరపాళెం, కొండసముద్రం పేదలకు మొత్తం 324 ఎకరాల భూమికి మంత్రి పట్టాలు యిచ్చారు. రాచెర్వుపాళెం, మొగిలిచర్ల గ్రామస్థులు 28 మందికి తలా 50 రూపాయల లెక్కన వంచారు.

—ఇవీ మంత్రుల ఒంగోలు జిల్లా పర్యటన విశేషాలు. దీనికి యివి వత్త పర్యటనలుగానే వుంటాయి; చెప్పుకోదగిన విశేషాలేమి వుండవు-రెండు బహిరంగ సభలు, రెండు ప్రారంభోత్సవాలు, నాలుగు విందులు తప్ప. ఈ అత్యవసర పరిస్థితుల్లోకూడా ఈ అర్భాటాలేమిటి-అని మనం మంత్రులను అడిపోసి కొంటాంగాని, పాపం వాళ్ళేం చేస్తారు? వారి అభిమానులు తమ భక్తిశ్రద్ధలు ప్రదర్శించుకోడానికి చేసే హంగామాలివన్నీ. కాదంటే అనుచరులు మీనక వహిస్తారేమోనని మన మంత్రులు అన్నిటికీ తలలూపుతుంటారు.

కృష్ణస్వామి సంస్మరణ సభ

కందుకూరు కాలేజి అభ్యున్నతికోసం నిర్వ్యాజంగా, నిరుపమానంగా కృషిచేసి; కందుకూరియుల హృదయాల్లో చెదరని స్థానం అక్రమించుకుని, అకాల మరణం చెందిన ప్రిన్సిపాల్ శ్రీ బి. కె. కృష్ణస్వామి సంస్మరణసభ 18 తేది కాలేజి ఆవరణంలో జరిగింది. మంత్రి శ్రీ చెంచురామానాయుడు, కాలేజి ప్రధానదాత శ్రీ తిక్కవరపు రామిరెడ్డి, జిల్లాకలెక్టరు శ్రీ కె. చంద్రయ్య, యస్. వి. యూనివర్సిటీ రిజిస్ట్రారు శ్రీ యం. కె. రామకృష్ణన్ పాల్గొన్న ఆ సభలోనే కాలేజి విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవంకూడా జరిగింది.

ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించి, కాలేజిలోని వివిధ కార్యక్రమాలను వివరించారు. విద్యార్థిసంఘ ఉపాధ్యక్షుడు ఎ. పురుషోత్తం స్వాగతం చెప్పాడు.

తిక్కవరపు రామిరెడ్డిగారు స్వర్గీయ కృష్ణస్వామి తైలవర్ణ చిత్రాన్ని ఆవిష్కరించారు. తెర తొలగుతూనే కృష్ణస్వామి మూర్తినిచూచి ప్రేక్షకులుకంటనీరు పెట్టారు; అనేకులు పుష్పాంజలి సమర్పించారు. వక్తలందరు కృష్ణస్వామి గుణగణాలను ప్రశంసించారు.

కృష్ణస్వామి సంస్మరణార్థం కాలేజి వెలువరించిన ప్రత్యేక సంచిక 'శ్రద్ధాంజలి'ని జిల్లాకలెక్టరు చంద్రయ్యగారు ఆవిష్కరించారు. మేజర్ రఫి ఉద్దీన్ అహ్మద్ సందేశాలు చదివారు; అప్పయ్యశాస్త్రి పూజ్యసంస్మరణం పేరిట పద్యాలు చదివారు.

కాలేజి లెక్చరర్లు కృష్ణస్వామి కుటుంబ సహాయార్థం అయన కుమారుడు అశోక్‌కు మంత్రి నాయుడుగారిద్వారా ఒక చెక్‌ను బహూకరించారు. చిత్రంగీసిన అకురాతి కోటీశ్వరరావును మంత్రి సన్మానించారు. కాలేజి అన్ని రంగాల్లోనూ ముందుకువచ్చి మంచిపేరు తెచ్చుకుంటున్నందుకు నాయుడుగారు అభినందించారు.

ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. విద్యార్థి కార్యదర్శి కృష్ణమూర్తి వందన సమర్పణ చేశాడు.

—కొరవ 12 వ పేజీలో

EVEREADY
BATTERIES
The following are the suggested maximum consumer price for EVEREADY BATTERIES

950 Batteries	Rs.	0—92 per piece
935 ,,	Rs.	0—81 ,,
712 ,,	Rs.	0—86 ,,
915 ,,	Rs.	0—86 ,,
1050 ,,	Rs.	1—40 ,,
1035 ,,	Rs.	1—29 ,,
276P ,,	Rs.	8—35 ,,
286 ,,	Rs.	14—13 ,,
216 ,,	Rs.	4—50 ,,
234 ,,	Rs.	4—50 ,,

(Inclusive of Taxes)

Distributors:
M/s. RAMA AGENCIES
CHINNA BAZAAR - NELLORE.

ఒంగోలు వార్తలు

(11వ పేజీకొరవ)

అది కేవలం విద్యార్థి సభలాగాలేదు; అవరణమంతా జనసమూహంతో కిటకిట లాడిపోయింది. కృష్ణస్వామివట్ట కందుకూరియులకువున్న ప్రగాఢాభిమానానికి యీసభ నిదర్శనమైంది.

కందుకూరు కాలేజి
ఐచ్చిక సంఘాలు

విద్యార్థుల్లో సాహిత్య విలసనాన్ని, లలితకళలపట్ల అభిరుచి కలిగించేందుకు కందుకూరు కాలేజిలో అరుగుతున్న కృషి బహుశా మరేకాలేజిలోనూ జరగడం లేదేమో! దాదాపు ప్రతివారం యేదో ఒక కార్యక్రమం అక్కడ నిర్వహింపబడుతుంటుంది. రచయితలకు, చిత్రకారులకు, గాయకులకు విడివిడిగా మూడు ఐచ్చిక సంఘాలను యేర్పాటుచేశారు. ఆ సంఘాల సంయుక్త ప్రారంభోత్సవం 8 వేది గాంధి స్మారకభవనంలో జరిగింది. ప్రసిద్ధ చిత్రకారుడు, విజయవాడ కాలేజి ప్రధానాంధ్రోపన్యాసకుడు శ్రీ ఎ. కోటీశ్వరరావు ముఖ్య అతిథి. ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. ఎ. వెంకటాచలపతి అతిథిని సభకు పరిచయం చేశారు.

కవిత్వంలోని రసాత్మకతను, అధునిక కళాఖండాల్లోని వైచిత్ర్యాన్ని, అధునిక కళాకారుల అభిరుచులను, శిల్పోత్పత్తి ప్రక్రియలను అయిన సంగీత ప్రభావాన్ని వివరిస్తూ కోటీశ్వరరావు, విద్యార్థుల్ని ఉత్తమ, సృజనాత్మక కళాసృష్టికి ప్రయత్నించమని ఉద్బోధించారు. శ్రీ ప్రసాదరావు వందన సమర్పణం చేశారు.

విద్యార్థుల్లో కళాభిజ్ఞానాన్ని కలిగించడానికి యిలాంటి ఐచ్చిక సంఘాలను ప్రారంభించింది స్వర్గీయ టి. కె. కృష్ణస్వామి. అయన చిత్రపటాన్ని జీవం తొణికిసలాడేట్టు గీసిన కోటీశ్వరరావు యీ సంఘాల ప్రారంభోత్సవం చేయడం సముచితంగా వుంది.

రక్షణ నిధికి
విరాళాలు

10 వేది జిల్లాకలెక్టరు శ్రీ కె. చంద్రయ్య జిల్లా ప్రముఖుల అత్యవసరసభ నేర్పాటు చేశారు. ఆ సభలో పాల్గొన్న ప్రముఖులు దేశ రక్షణ నిధికి విరాళాలు ప్రకటించారు. జిల్లాకలెక్టరు, పి. పి ఒక్క నెల వేతనం; యం. యల్. ఎ లు శ్రీ దింతారామచంద్రారెడ్డి, శ్రీ గాదె వెంకటరెడ్డి ఒక్కనెల గౌరవ వేతనం; మునిసిపల్ ఛేర్మన్, కౌన్సిలర్లు నెల గౌరవ భృతి రూ 600 లు; జి. పరిషత్ ఛేర్మన్ రూ 100, కామా యిర్రిగేషన్ సర్కిల్ పండు నుండి 25 రూపాయలు; బదరీనాథ్ రైస్ మిల్లు యజమాని శ్రీ దేవతు ముసలారావు రూ 216; లాయరు శ్రీ బత్తుల సత్యనారాయణ రూ 500, శ్రీ ఖాసిం సాహెబ్ రూ 516, అర్బన్ బ్యాంకు సిబ్బంది ఒక్కరోజు వేతనం విరాళాలు ప్రకటించారు.

అర్బన్ బ్యాంకు యెన్నికలు

ఎంత దిన్న యెన్నికలైనా కానివ్వండి– కార్డు తిరగాల్సిందే; పెట్రోలు కావాల్సిందే; డబ్బు ఖర్చవాల్సిందే! ఒంగోలు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యెన్నికలకు 30 వేలు ఖర్చు అయివుంటుందట – యీ కష్టకాలంలో!

చేర్మెన్‌గా షేక్ ఖాసింసాహెబ్, వైస్ చేర్మన్‌గా కాకమాని నరసింహం, డైరెక్టర్లుగా బొమ్మరాజు పాండురంగారావు, నల్లూరి అదిశేషయ్య, శృంగారపు సీతారామయ్య నాయుడు, రావినూతల వెంకట మంత్రరావు, గంగిశెట్టి కోటయ్య యెన్నికయ్యారు.

అద్దంకిలో జూనియర్
కాలేజికి ప్రయత్నం

అద్దంకిలో జూనియర్ కాలేజి స్థాపనకు ప్రభుత్వానికు జిల్లాకలెక్టరు శ్రీ కె. చంద్రయ్య అంకురార్పణం చేశారు. వి. వ. హైస్కూల్లో 20 వేది ఒక సమావేశం యేర్పాటు చేశారు; వర్తకసంఘాలు, డాక్టర్లు, లాయర్లు పాల్గొన్నారు. నిధులు, స్థలం సేకరించడంగూర్చి చర్చించారు.

శ్రీ చంద్రయ్య అధ్యక్షుడుగా, యం. రామచంద్రారెడ్డి, డి. వ్యకాశం, సిహెచ్. పిరయ్యచౌదరి, కాకాని పాపయ్య, యు. నాగిశెట్టి సభ్యులుగా, సిహెచ్. రాధాకృష్ణమూర్తి కార్యదర్శిగా ఒక కమిటీ యేర్పాటైంది.

తాలూకా కేంద్రమైనా అద్దంకిలో జూనియర్ కాలేజి లేకపోవడం విచిత్రం. కలెక్టరుగారి ప్రయత్నాలు సఫలం కాగలవని ఆశిస్తున్నాం.

(మొదటిపేజి కొరవ)

బలమైన వర్గంలో చేరిపోవడానికి, లేదా దానికి నాయకత్వం వహించడానికి అయన ఇష్టపడడంలేదు- అయన ప్రధాన మంత్రినికమనాయకురాలుగా నిర్ణయించుకున్నారు. మతోగ్రూపు సంబంధం అయనకు సమ్మతంకాదు. ఈ పరిస్థితిలో అయన తన పరిపాలనను కొనసాగించవలసి వుంటుంది. అందుకున్న కబ్బందులు ఎవరైనా పూహించవచ్చును. నిర్ణయాలు జరగకపోవడానికి ఇదే ప్రధానమైన కారణమంటే, అతిశయోక్తికాదు.

పల్లెలు

(5వ పేజీ కొరవ)

మూడు బిక్కెట్లు చీరాలకు, ఒకటి నెల్లూరుకు తీసుకొని ఉత్తరం పోయే రైలులో ఎక్కి పోయినట్లు తెలుస్తున్నది. వీన్నిబట్టి పిళ్లె సెటిలర్స్‌గా వుండవచ్చునగ; అర్ధరాత్రి సర్వేపల్లిరోడ్డుమీద ఏదోగ్రామంలో దొంగతనానికి పథకం వేసుకొనిపోతూ, దారిలో చిక్కిన ఈఅవకాశాన్ని వినియోగించుకొని, అప్పటికప్పుడే వెళ్ళిపోయి వుంటారని అనుమానిస్తున్నారు. పొలిస్ ఆ రైలును వాచ్ చేయలేక పోయిందట; లేకుంటే సొత్తుతోటి దొంగలూ సునాయాసంగా దొరికిపోయి వుండేవారు. కవ్వరాళ్ళపై వగైరా వ్యవహారాలన్నిటిని పొలిస్ వరిశోధిస్తున్నదట.

ఈ దోపిడితో రాత్రిపూట సర్వేపల్లి రోడ్డునేకాదు, ఇతరరోడ్లలో ప్రయాణించడానికికూడా ప్రజలు జంకుతున్నారు.

వెంకటాచలంలోను, చుట్టుప్రక్కల అనేక గ్రామాలలోను దొంగతనాలు జరిగాయి; చివటపాళెంవాళ్ళు దొంగలను పట్టివ్వడంకూడా జరిగింది; కాని అదొంగలు పొలిస్ లాకప్ నుండి తప్పించుకొని పోయారు. వెంకటాచలంవద్ద తూములో పోగొట్టువున్న ఒకపెట్టి దొరికింది. అది పొలిస్‌కు స్వాధీనం చేయబడింది. ఇవి కరవది గ్రామస్తులకి సంబంధించి వుండాలని ఆ ప్రొపోట్లను బట్టి భావించడం జరిగింది. వెంకటాచలం పొలిస్ వేటపాళెం పొలిస్‌కు ప్రాసిందట. ఇప్పటికి అతీగతిలేదు. ఇందులో అందోళన చెందవలసిన విషయం ఎక్కడో ఒంగోలు సమీపం కరవదికి సంబంధించిన ప్రొపోట్లు వగైరా కాగితాలున్న పెట్టె ఇక్కడి రెండుకొట్టింది, ఎట్టావచ్చింది అనేదే. పెట్టెలో నగనట్ర, డబ్బు గిబ్బు ఏమైనా వుంటే, అవిమాత్రం తీసుకొని, ఈ కాగితాలను పారేసికొయి వుండవచ్చు. ఏమైనా దాని సంగతి సందర్భాలు తేలాలి గదా! అప్పయ్యగేటు సమీపంలోని క్రాతల్ గుడిసెల మీద పొలిస్ దాడులు చేస్తూనేవుంది; అవ్యాపారం నిరాఘాటంగా సాగిపోతూనే వుంది!

పిటిన్నిటిని గూర్చి ఎప్పటికప్పుడు మేము వ్రాయడం, పత్రికలో దీనిని దండగ చేసుకోవడంగా వుంటున్నదికాని; గమనించవలసిన వారు గమనించడం, తీసుకోతగిన చర్యలు తీసుకోవడం జరగడంలేదు. ఔదారము, నిస్పృహ కల్గించే అంశం ఇదీ!!

జనవాణి

(2వ పేజీకొరవ)

పైవదువుల విషయంలో తగిన నిర్ణయం తీసుకొంటుందని ఆశిస్తున్నాను.

నెల్లూరు —వి. రామచందర్

▲

పెన్షన్లు ఇవ్వాలి

మన ఆంధ్ర ప్రభుత్వం 'దుర్భిక్ష బలంరాజా' అను సూక్తిని తుచ తప్పకుండా పాటిస్తూ, ఉదారభావంతో 'ఓల్డ్ యేజ్ పెన్షన్స్' యేర్పాటుచేసింది. అన్ని రకాల హైస్కూళ్ళు, కాలేజిల్లో పనిచేసిన ఉపాధ్యాయులకు రిటైర్ అయిన తర్వాత పెన్షన్ వస్తూంది; కాని ప్రైవేట్ కాలేజిల్లో పనిచేసినవారికి మాత్రం యీ సౌకర్యం కలిగించబడలేదు. కేవలం ప్రైవేటుకాలేజి అధ్యాపకులైనంతమాత్రం వారిని ఈ దిన్న చూపు యెందుకు చూడాలి? పృద్ధాప్యంలో వేరే జీవనాధారంలేని అధ్యాపకుల కడగండ్లు వర్ణనాతీతం. మునుపు విద్యామంత్రిగా వుండిన ముఖ్యమంత్రి పి వి నరసింహారావుగారికి ప్రైవేటుకాలేజి అధ్యాపకుల యిబ్బందులు తెలియనివికావు. వారు శ్రద్ధవహించి, ప్రైవేటు కాలేజిల్లో పనిచేసి రిటైర్ అయిన ఉపాధ్యాయులకు అందరికి వలెనే పెన్షన్ యిచ్చే యేర్పాటు చేయవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను.

నెల్లూరు— ఒక వృద్ధోపాధ్యాయుడు

నెల్లూరుమండల
వేదపరిషత్తు
నెల్లూరు.

ఇరవై మూడవ వార్షిక సమావేశము యీ నెల 25, 26 తేదులు కావలిలోని పాత పోస్టాపీసువీధిలో శ్రీ కొండూరు నరసింహంగారి యింట జరుగును. గోదవర్రు అగ్రహారం వాస్తవ్యులు వురాణోపన్యాసరత్న, సాహితీవతంస్కులు బ్రహ్మశ్రీ రాచగొండ పురుషోత్తమశాస్త్రిగారు ఉపన్యసింతురు. యెల్లరు విచ్చేయు ప్రార్థన. ఇట్లు,

కార్యనిర్వాహకవర్గము.

గుంటూరు అడిషనల్
సబ్ కోర్టులో

O. S. 34 of 40 E. A. 154 of 71

త్రిపురమల్లి బాపమ్మ —పిటీషనరు (డి. హో.)

దోరెడ్డి రమురాం —2-వ రెస్పాండెంటు

పిటీషనరు (డి. హో.) తరపున తెలియజేయునది ఏమనగా: ఈ నెంబరులో చనిపోయిన జె. డి. అర్. అయిన మూరెడ్డి వెంకటసుబ్బారావుగారికి వారు జె. డి అర్.గా చేర్చగలందులకు వారు పిటీషన్ దాఖలుచేసి ఎన్నిచర్యాయములు నోటీసులు చేసిననూ తీసుకోకయుండినందున తిరిగి పబ్లికేషన్‌ద్వారా నోటీసు చేయగలందులకు 19-1-72 తేదికి వాయిదావేసినారు గనుక అప్పీవణలయున్నవారు వాయిదారోజు 10 గంటలకు హైకోర్టువారియెదుట తెలియజేసుకోవలయును.

— జూలాగి యజ్ఞనారాయణపంతులు పిటీషనరు అడ్వకేటు.

PHILIPS

త్వరపడుడు!

సంక్రాంతికి

మా శుభాకాంక్షలు

ఉచితము లెదరుకేసు ఉచితము

MODEL No. 15 RL 311

ప్రిన్సు డిలక్సు II


రెండు బ్యాండ్లు

సర్వప్రపంచ శ్రవణతగల సెట్టు

అన్ని స్టేపన్సు వినగలరు

రూ 210లు.

పన్నులధికము.



ఈ ఫిలిప్సు రెండుబ్యాండ్ల ట్రాన్సిస్టరును 1-1-72 తేదినుండి 15-1-72 లోగా కొన్నవారికి లెదరుకేసు ఉచితముగా యివ్వబడును.

సాయినాథ అండ్ కో.,

ట్రంకురోడ్డు (ఫోన్: 78) నెల్లూరు.

ప్రత్తి ఉత్పత్తిదారులకు ప్రకటన

ఎం. సి. యు. 5 విత్తనములు

కిలో ఒక్కరూపాయచొప్పున రైతులకు సరఫరా చేయబడుచున్నవి, కావలసినవారు ఈ క్రిందివారినుండి పొందవచ్చును.

ఎం. సి. యు. 4 విత్తనములుకూడ

త్వరలో ధరకు సరఫరా చేయబడును.

నెల్లూరు కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ Ltd.

ఇండస్ట్రియల్ ఎస్టేటు యెదుట,

నెల్లూరు.

English Tutorial Institute

for B. A., B. Sc.. STUDENTS

Seperate classes for girls and Boys

Special Session for II Yr. Students for April 1972 Exms.

Please meet :

Durbha Ramamurthy M. A.. B. ED.,

Former Head of the English Dept., V. R. C., Nellore,

17/1 Rayaji Street — NELLORE.

Andhra Pradesh State Electricity Board

TENDER NOTICE

Sealed tenders for the work "Concreting of poles in Nellore town distribution" will be received in prescribed tender form by the under signed upto 15-00 Hrs on 5-1-72 and will be opened at 15-30 Hrs. on the same day. The approximate value of work will be Rs. 25,000 and Rs. 625 towards EMD in the Shape of D. D. in favour of Divisional Engineer/Operation/Nellore should be enclosed to the tender. The tender specifications will be available for sale during the office hours upto4-1-72. Cost of each tender specification Rs. 5-15 No. mode of payment other than cash or Money Order will be accepted.

The Divisional Engineer Operation reserves the right to reject any or all the tenders without assigning any reasons.

V. S. MURTHY

Divisional Elecl.Engineer Operation/Nellore.

Grams : Openger, Phone No. 70

Edited, Printed, and Published by N. Siva Ramamurthy at The Ramin Ryot Press, 170, Thiruparajuvari Street, Nellore (A. P.)